స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

హైడ్రాపై బీజేపీ, బీఆర్‌ఎస్ కుట్రలు
- ప్రజలు స్వాగతిస్తుంటే.. వీరు విమర్శిస్తున్నారు
- నీట్‌పై కేంద్రం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించింది
- మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

2

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 70 | బుధవారం, 29 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 70 | WEDNESDAY, JULY 29, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |



# పరీక్షల సంస్కరణల బిల్లుకు మద్దతిస్తాం

- గతంలో జరిగిన తప్పులపై వివరణ ఇవ్వాల్సిందే
- మహిళా బిల్లుతో డీలిమిటేషన్ చేర్చి గందరగోళం చేస్తున్నారు
- అధికారంలోకి రాగానే హైడ్రాను బంగాళాఖాతంలో వేస్తాం
- మీడియాతో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

న్యూఢిల్లీ, జులై28 (వార్త వేదిక సూర్య): మంచి ఉద్దే శంతో పరీక్షల సంస్కరణల బిల్లు తీసుకొస్తే బీఆర్‌ఎస్ మద్దతు ఇచ్చి స్వాగతిస్తుందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొత్త బిల్లులు తీసుకురావడానికి ముందు గత తప్పుల నుంచి ఏమి నేర్చుకుందో ప్రజలకు చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ఐదుసార్లు పేపర్ లీక్‌లు జరిగాయని.. అందులో ధర్మేంద్ర ప్రధా న్ విద్యాశాఖ మిగతా 2లో..



# అమరావతిలో జెనోమిక్ సొల్యూషన్ సెంటర్

- ఏపీ ప్రభుత్వంతో ఎంఓయ కుదుర్చుకున్న ఆస్ట్రాజెనెకా ఇండియా
- దేశంలోనే మొదటి ప్రెసిషన్ అంకాలజీ పరిశోధనకు ఒప్పందం
- సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంఓయ కుదుర్చుకున్న ఫార్మా సంస్థ

అమరావతి, జులై 28 (వార్త వేదిక సూర్య):

కాన్సర్ రంగంలో జన్యుపరమైన పరిశోధనల ద్వారా వైద్య చికిత్సలను అందించేందుకు వీలుగా కీలకమైన ముందడుగు పడింది. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ విధానాన్ని ప్రారంభించేందుకు వీలుగా అంతర్జాతీయ ఫార్మాసుటికల్, బయో టెక్నాలజీ దిగ్గజ సంస్థ ఆస్ట్రాజెనెకా ఇండియా ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ జెనోమిక్స్ సొల్యూషన్ సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయ కుదుర్చుకుంది. సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో వైద్యారోగ్యశాఖ' ఆస్ట్రాజెనెకా ఇండియా సంస్థల ప్రతినిధులు ఒప్పందాలపై సంతకాలు చేశారు. రిలయన్స్‌కు చెందిన స్టాండ్ లైఫ్ సైన్సెస్, క్యూఆరఏఐ సంస్థలతో కలిసి ఆస్ట్రా జెనెకా ఇండియా ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్స్ సెంటర్ ఏర్పాటు చేయనుంది.



అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ చికిత్సా విధానాన్ని ప్రారంభించేందుకు ఈ ఎంఓయ కుదుర్చుకున్నారు. ఊపిరితిత్తులు, మిగతా 2లో..

ఒక అధికారిని ఎక్కడ నియమించాలనేది

# ప్రభుత్వ విచక్షణాధికారం

హైడ్రా కమిషనర్ రంగనాథ్ కోర్టు ధిక్కరణ కేసులో హైకోర్టు తీర్పుపై స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి

- తప్పుడు కేసులపై న్యాయస్థానాల్లో ఎదుర్కొంటామని ప్రకటన
- భవిష్యత్తులోనూ హైడ్రా కార్యక్రమాలను కొనసాగిస్తాం..
- ఎవరు అధికారిగా ఉండాలో మాకు స్పష్టత ఉంది
- కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోం
- హైడ్రాపై కావాలనే తప్పుడు ప్రచారాలు
- కావాలనే సోషల్ మీడియాతో దుష్ప్రచారాలు
- ఢిల్లీలో మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



న్యూఢిల్లీ: ఒక ప్రభుత్వ అధికారిని ఎక్కడ నియమించాలనేదే ప్రభుత్వ విచక్షణా అధికారమని దీనిని ఎవరూ గుంజుకోలేరని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన గొప్ప సంస్కరణ హైడ్రా అని దీనిని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. కబ్జారాయుళ్లు, బీఆర్‌ఎస్ నేతలు మాత్రమే హైడ్రాను వ్యతిరేకిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకుంటే పేదలైనా, పెద్దలైనా చూస్తు ఊరుకోబోమని తేల్చి చెప్పారు.హైడ్రా పనులు కొనసాగించి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కబ్జాకోర్లు మాత్రమే హైడ్రా వద్దంటున్నారని పేర్కొన్నారు. ఢిల్లీలో పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోమని స్పష్టం చేశారు. గండిపేట, బతుకమ్మ కుంటలను ఆక్రమించింది పేదలా? పెద్దలా? అని విపక్షాలను ఆయన ప్రశ్నించారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా? పెద్దలదా? అని వారిని నిలదీశారు. హైడ్రా తాము తీసుకొచ్చిన అతిపెద్ద సంస్కరణగా సీఎం అభివర్ణించారు. హైడ్రాకు ఉన్నతాధికారిగా ఎవరిని నియమించాలనే విచక్షణ తమ ప్రభుత్వానికి ఉందని కుండబద్దలు కొట్టారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి సోమేశ్ కుమార్‌పైన 400 పైగా కోర్టు ధిక్కరణ కేసులున్నాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దురుద్దేశంతోనే కేసులు వేసి కోర్టును తప్పుదోవ పట్టించారంటూ మిగతా 2లో..



## తెలంగాణకు 11.56 లక్షల ఇండ్లు కేటాయించండి

- స్థానిక అవసరాలకు తగినట్లు వీబీ జీ రామ్ జీలో పనులు చేర్చండి
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

2 లో..

# ప్రశ్నపత్రాల లీకేజీలకు కారకులను కఠినంగా శిక్షించాలి

- అప్పట్లో గ్లోబరీనాపై చర్యలు తీసుకోకపోవడంతో సమస్య
- గ్లోబరీనా అక్రమాలు సీబీఎసఈకీ విస్తరించాయి
- కేసీఆర్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.8 వేల కోట్లు
- ఇకనుంచి సకాలంలో ఫీజుల చెల్లింపునకు చర్యలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ: ప్రశ్నపత్రాలలీకేజీలకు కారణమైన వాళ్లను కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించినప్పుడు పెద్దగా సమస్యలు లేవని, ఆఫ్‌లైన్‌లో నిర్వహించినప్పుడే సమస్యలు వస్తున్నాయన్నారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. అనుమతి లేకుండానే దేశంలో కోచింగ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, అవి ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వడానికి వేదికలుగా మారుతు న్నాయని సీఎం విమర్శించారు. ఈ విషయంలో జాతీయస్థాయిలో ఒక విధానాన్ని రూపొందించాల్సిన అవసరమున్నదని సీఎం అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీల మీద ఆధిపత్యం చెలాయించాలనే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని సీఎం సూచించారు. విద్యను వీలైనంతవరకు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంచితే తప్పిదాలకు అవకాశం తక్కువగా ఉంటుందని, ఈ అంశంపై పార్లమెంట్ చర్చ జరగాల్సి ఉందన్నారు. సభలో చర్చ జరిగితే రాహుల్ గాంధీ అన్ని అంశాలపైమాట్లాడతారని సీఎం తెలిపారు. ప్రశ్నా పత్రాలలీకేజీల నివారణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసే చట్టాన్ని చూసి తర్వాత రాష్ట్రంలో ఏం చేయాలనేదిచూస్తామని సీఎం ఒక ప్రశ్నకుబదులిచ్చారు. యపీఎస్సీ విధానంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి నియామకాలు మిగతా 2లో..



## సాంకేతిక పరిశ్రమలకు అనుకూల వాతావరణం

- అనుకూల వాతావరణం కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- స్కైరూట్ ఏరోస్పేస్ వ్యవస్థాపకులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- స్కైరూట్ విజయాన్ని ప్రశంసించి సిఎం

2 లో..

# కాంగ్రెస్—ఎంఐఎం అక్రమ ఓటు బ్యాంక్ రాజకీయాలను సహించం

- విద్యార్థులు, నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ అన్యాయం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు



హైదరాబాద్, జూలై 28 (వార్త వేదిక సూర్య):

కాంగ్రెస్—ఎంఐఎం కలిసి అక్రమ ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతున్నాయని, బంగ్లాదేశీయులు, రోహింగ్యాలను ఓటర్ల జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో మాజీ ఐఆర్‌ఎస్ అధికారి సుధాకర్ రెడ్డి బీజేపీలో చేరిన సందర్భంగా మాట్లాడిన ఆయన, ఆధారాలు లేని వ్యక్తులకు ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్లు జారీ చేసి వాటిని ఓటరు నమోదు ప్రక్రియలో ఉపయోగించాలనుకోవడం ప్రజాస్వామ్యానికి మిగతా 2లో..

రైతులకు బకాయిలు

# వెంటనే చెల్లించాలి

- నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు: మంత్రి తుమ్మల
- సీడ్ కంపెనీలు, ఆర్గనైజర్లతో ఉన్నతస్థాయి సమీక్ష
- ఆగస్టులో గత ఏడాది బకాయిలు.. డిసెంబర్‌లోపు ఈ ఏడాది చెల్లింపులు పూర్తి చేస్తామని కంపెనీల హామీ

హైదరాబాద్, జూలై 28 (వార్తా వేదిక సూర్య):

పత్తి విత్తనోత్పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీడ్ కంపెనీలను ఆదేశించారు. రైతుల ప్రయోజనాలకు భంగం కలిగేలా ఎవరైనా వ్యవహరిస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడదని స్పష్టం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి సీడ్ కంపెనీల ప్రతినిధులు, సీడ్ కంపెనీ అసోసియేషన్ సభ్యులు, వివిధ జిల్లాల ఆర్గనైజర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి విజ్ఞప్తి మేరకు రైతులకు, ఆర్గనైజర్లకు రావాల్సిన బకాయిల అంశంపై సమావేశంలో మిగతా 2లో..






భూ వివాదాలు లేని

# తెలంగాణే లక్ష్యం

- రీ-సర్వే వేగవంతం చేయాలి
- రెవెన్యూ మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- యశోద ఆసుపత్రిలో పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన పొంగులేటి
- కుటుంబ సభ్యులకు భరోసా

హైదరాబాద్, జులై 28 (వార్తా వెదిక సూర్య):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీ–సర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార—పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. సచివాలయంలో రెవెన్యూ, సర్వే శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడం, ప్రతి భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ గుర్తింపు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 70 బుధవారం 29 జులై, 2026



## పరీక్షల సంస్కరణల బిల్లుకు మద్దతిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రిగా మదుసార్లు జరిగాయని వివరించారు. ప్రస్తుతం దేశానికి జవాబుదారీతనం, పారదర్శకత, దీర్ఘకాలిక సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. డా.కె.రాధాకృష్ణన్ కమిటీ సిఫార్సుల అమలు ఏమైందో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అలాగే నందన్ నీలేకని కమిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నామని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఇప్పటికే పార్లమెంట్ ఆమోదించింది.. అయితే దానిని డీలిమిటేషన్‌తో ముడిపెట్టి రాజకీయ గందరగోళం సృష్టించారని విమర్శించారు. డీలిమిటేషన్‌పై ఇప్పటివరకు ప్రభుత్వం ప్రత్యేక బిల్లు తీసుకు రాలేదని వివరించారు. అందుకు ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ఉదాహరణ అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం'2014 ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో లోక్‌సభ స్థానాలు పెంచాలని చట్టంలో ఉన్నప్పటికీ, 12 ఏళ్లుగా అవి అమలు కాలేదన్నారు. పార్లమెంట్ ఆమోదించిన చట్టాన్నే అమలు చేయని ప్రభుత్వం.. కొత్త హామీలను ప్రజలు ఎలా నమ్ముతారని సందేహం వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి జనాభా లెక్కల తర్వాత లోక్‌సభ స్థానాల పునర్విభజన జరగాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 1971 జనాభా లెక్కల తర్వాత డీలిమిటేషన్‌ను నిలిపివేసి, ఆ తర్వాత వాజ్‌పేయి ప్రభుత్వం కూడా ఆ గడువును పొడిగించిందని వివరించారు. ఈ కాలంలో దక్షిణ భారత రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమర్థవంతంగా అమలు చేశాయని.. కానీ ఉత్తర భారతంలోని రాష్ట్రాల్లో జనాభా అధికంగా పెరిగిందని సోదాహరణగా తెలిపారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా స్పష్టత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈసందర్భంగా కేటీఆర్ డిమాండ్ చేశారు. నిన్న హైకోర్టు హైడ్రా అనేది 9 తలల విష సర్పం అని చెప్పింది. ముఖ్యమంత్రి ఇంతకంటే చెంపపెట్టు ముఖ్యమంత్రికి ఏముంటుంది.. సిగ్గుండాలని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేటీఆర్ ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులతోపాటు పలు ఐటీ సంస్థల అంశాలను కేంద్రమంత్రితో చర్చించారు. అనంతరం ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావుతో కలిసి ఢిల్లీలో విడియాతో మాట్లాడుతూ.. బడాబాబులను మాత్రం వదిలిపెట్టి గరీబోళ్ల ఇండ్ల విద పడి.. రాష్ట్ర రెవెన్యూ మంత్రి ఇల్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెరువులో ఉంటది. దాన్ని హైడ్రా ముట్టదు. రాష్ట్ర ముఖ్యమంత్రి సోదరుడి ఇల్లు ఎఫ్‌టీఎల్‌లో ఉంటది. దాన్ని హైడ్రా ముట్టదు. రాష్ట్ర మంత్రులు వివేక్, శాసనమండలి చైర్మన్ గుత్తు సుఖేందర్ రెడ్డి, రాష్ట్రంలో ఇంకా కీలక నేతలు చాలా మంది బిల్డింగులన్నీ చెరువుల్లో, శిఖాల్లో ఉన్న వాటిని మాత్రం హైడ్రా ముట్టదని కేటీఆర్ అన్నారు. కబ్జాకోరులని ముఖ్యమంత్రి అంటున్నరు. అందరికంటే పెద్ద కబ్జాకోరులే వి అన్నదమ్ములు కదా.. అందరికంటే ఎక్కువ ఆస్తి దోస్తున్నది.. అందరికంటే ఎక్కువ విధ్వంసం చేస్తున్నది వి మంత్రులు కదా..? కోటి ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టింది నీ మంత్రులు కాదా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం దిగిపోయిన నాడు రాష్ట్రంలో నిషేధిత భూముల ఎంతంటే మొత్తం 16 లక్షల ఎకరాలు.. ఇవాళ అది కోటి ఎకరాలకు చేరుకుంది. ఏ కారణం చేత కోటి ఎకరాలు పెడుతున్నరు. 30 శాతం కమిషన్ తీసుకోవడం లేదా..? వి మంత్రులు.. అని ప్రశ్నించారు. కబ్జాకోరులు, భూదందాలు చేసేది.. భూమిని భూహారతిలాగా మింగుతున్నది నీ ప్రభుత్వం, నీ మంత్రులు కాదా..? ప్రజలకు తెల్వదా..? అని అన్నారు. హైడ్రా పేరుతో నువ్వు సృష్టిస్తున్న అరాచకం కొన్ని వేల ఇండ్లు హైదరాబాద్‌లో కూలగొట్టి ఒక ఇటుక పెట్టకుండా.. ఇల్లు కట్టకుండా విధ్వంసం సృష్టించి రియల్ ఎస్టేట్‌ను సృష్టించి నువ్వు డబ్బులు సొమ్ము చేసుకుంటున్నవ్ అంటూ మండిపడ్డారు. పెద్ద పెద్ద బిల్డర్లు ఇవాళ చెరువుల్లో ఇండ్లు, బిల్డింగులు కడుతుంటే నీకు కనబడదు. కానీ ఇవాళ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నవ్. అందుకే మేమనేది హైడ్రా అనేది బ్లాక్‌మెయి లింగ్ ఎక్స్‌టార్షన్ టూల్ ఆఫ్ రేవంత్ రెడ్డి. అందుకే మా ప్రభుత్వం వచ్చిన మొదటి రోజే హైకోర్టు చెప్పిన విధంగా దాన్ని ఎత్తి బంగాళాఖాతంలో పడేస్తామన్నారు. ఒక అధికారి 63 సార్లు కోర్టు ధిక్కరణకు పాల్పడినట్టు చరిత్రలో ఎక్కడైనా ఉందా..? అని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సోదరుడి ఇల్లు, కాంగ్రెస్ నాయకుల ఫామ్ హౌసులు ఎందుకు కూలగొట్టడం లేదు..? చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఒక అధికారిని ఎక్కడ నియమించాలనేది ప్రభుత్వ విచక్షణాధికారం

(మొదటి పేజీ తరువాయి)

బీఆరఎస్ నేతలపై మండిపడ్డారు. కోర్టు తీర్పుని పరిశీలించి.. ఆ తర్వాత తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. హైడ్రా కార్యాచరణపైన తమకు పూర్తి స్పష్టత ఉందని అన్నారు. కబ్జాకోరులకు సహకరించొద్దంటూ విడియాకు సూచించారు. డబ్బులు పెట్టి సోషల్ విడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోతుకుంట భూముల కేసు విచారణ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని అభిప్రాయపడింది. ఆయన్ని తొలగించడం మినహా మరో ప్రత్యామ్నాయం లేదని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ పైవిధంగా స్పందించారు. ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలపై సవిక్షిస్తామని చెప్పారు. కబ్జాకోరులు ఫేక్ పత్రాలతో కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. చెరువులు, కుంటలు, నాలాలను కాపాడటమే హైడ్రా సిబ్బంది విధి. బతుకమ్మకుంటను కబ్జా చేస్తే రక్షించారు.. దానిపై కోర్టుకెళ్లారు. బతుకమ్మకుంటలో బీఆరఎస్ నేత 10 ఎకరాలు కబ్జా చేశాడు. కేసీఆర్ పర్యటన సందర్భంగా ఆ నేత పూల వర్షం కురిపించాడు. కబ్జాదారులను కాపాడేందుకు డబ్బు ఖర్చు చేసి సోషల్ విడియాలో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. హైడ్రాపై ప్రభుత్వానికి స్పష్టత ఉంది. ఒక అధికారిని ఎక్కడ నియమించాలనే విచక్షణాధికారం ప్రభుత్వానికి ఉంటుంది. తప్పుడు కేసులను న్యాయస్థానాల్లో ఎదుర్కొంటాం' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## తెలంగాణకు 11.56 లక్షల ఇండ్లు కేటాయించండి

న్యూఢిల్లీ: తెలంగాణకు ప్రధానమంత్రిఆవాస్ యోజన'గ్రావిణ్ కింద 11,56,915 ఇండ్లను కేటాయించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాతపేదలకు సొంత ఇల్లు నిర్మించి ఇవ్వడానికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కృషి భవన్ లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారంసమావేశమయ్యారు. ఈ సందర్భంగాఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వివరించారు. గత ప్రభుత్వం వినియోగించుకోకపోవడంతో రాష్ట్రంలో గతపదేళ్లపేదలు సొంత ఇల్లు నిర్మించుకోకపోవడంతో, ఇప్పుడు తీవ్ర డిమాండ్ నెలకొందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ రూపొందించిన ఆవాస్ ప్లస్ యాప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించినసర్వేలో11,56,915 అర్హులైన గ్రావిణ కుటుంబాలను గుర్తించినట్లు సీఎం తెలిపారు. సాధ్యమైనంతత్వరగాతెలంగాణకు ఇళ్లు కేటాయించాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈనేపథ్యంలో వికసిత్భారత్గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ)లో (వీబీజీరామ్‌జీ) అదనపు పనులు చేర్చాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వర్షాభావంతో పనులు లేనందున ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు, రైతు కూలీలకు జీవనోపాధులు మెరుగు పర్చేందుకు, పంటల వైవిధ్యీకరణ ప్రోత్సాహానికి అదనపుపనులను చట్టంలో చేర్చాలని సీఎం కోరారు.రైతులు తమ భూముల్లో కూరగాయలపందిళ్లు, పశుగ్రాస ప్లాట్ల అభివృద్ధి, మల్బరీ తోటల సాగు, పట్టు పురుగుల పెంపకం షెడ్లు, ఇళ్ల సవిపంలో ఆకు కూరలు, కూరగాయల తోటలు, వెదురు వనాలు పెంచుకునే పనులనువీబీ జీ రామ్ జీలోచేర్చాలని కేంద్ర మంత్రి చౌహాన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కొండ ప్రాంతాలతో పాటు కొండ వాలుల్లో నీటి నిల్వ చేసుకునే కందకాలు, ఇప్పటికే ఉన్న ప్లాంటేషన్లు, పండ్ల తోటల్లో తేమ రక్షణకుకందకాల నిర్మాణం, వరదలు, ఇసుక మేటలతోదెబ్బతిన్న భూముల పునరుద్ధరణకు అవసరమైన పనులు వీబీ జీ రామ్ జీలోచేపట్టాలని కేంద్ర మంత్రిని కోరారు. ఉపాధి హావి పథకం కింద ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణ సమయంలో90 రోజుల వరకు పనులు చేసే అవకాశం ఉండేదని సీఎం తెలిపారు. వీబీ జీ రామ్ జీ లోనూ అందుకు అనుమతి ఇప్పించాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను ముఖ్యమంత్రి కోరారు. స్థానిక అవసరాలకుతగినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించే ఇతర పనులను విబీ జీ రామ్ జీలో చేర్చాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వెంట ఎంపీలు డాక్టర్ మల్లు రవి, వేంనరేందర్ రెడ్డి, పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రామసహాయం రఘురాం రెడ్డి, సురేష్ షెట్కార్, గడ్డం వంశీ కృష్ణ, ఎం.అనిల్ కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి సలహాదారు రామకృష్ణారావు, సెక్టరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్ ఉన్నారు.

## ప్రశ్నపత్రాల లీకేజీలకు కారకులను కఠినంగా శిక్షించాలి

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టడంతోనే తాము పారదర్శకంగా పరీక్షలను నిర్వహించామని సీఎం తెలిపారు. విద్యార్థులకు నష్టం వాటిల్లకుండా, వారికి నమ్మకం, విశ్వాసం కలిగించేలా పారదర్శకంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సీఎం చెప్పారు. గ్లోబరీనావటి సంస్థలు నాడు అక్రమాలకు పాల్పడినా గత ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో వాళ్లు సీబీఎసఈ పరీక్షలవరకు విస్తరించి, వాటిని గందరగోళంచేశారని సీఎం విమర్శించారు. ఇలాంటి సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి పనులవిషయంలో సమస్యలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారానికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలోపరిస్థితుల పరి శీలనకు క్షేత్రస్థాయి పర్యటనకు రావాలని కేంద్ర మంత్రిని ఆహ్వానించినట్లు సీఎం తెలిపారు. ఫీజురీయింబర్స్ మెంట్‌కు సంబంధించి కేసీఆర్ ప్రభుత్వం రూ.8వేల కోట్లను బకాయిలను పెట్టి పోయిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎలాంటి వసతులు లేకుండా, దొంగ లెక్కలు చూపించి ఫీజు రీయింబర్స్‌మెంట్ కొట్టేయాలనుకునే సంస్థలవిద విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ విచారణ సాగుతోందని సీఎం తెలిపారు. సక్రమంగా ఉన్న వాళ్లకు బకాయిలుచెల్లిస్తామని ఓ ప్రశ్నకు సీఎం బదులిచ్చారు. కేసీఆర్ పెట్టిన బకాయిలే తమకు భారంగా మారాయన్నారు. తాము ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదన్నట్లుగా, మా ప్రభుత్వం కారణమన్నట్లుగా బీఆరఎస్ భ్రమలు కల్పించే ప్రయత్నం చేస్తోందని, దానికి బీజేపీ వంతపాడుతోందని సీఎం మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫీజు బకాయిలపై బీజేపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య ఎందుకు మాట్లాడడం లేదని సీఎం ప్రశ్నించారు. కూటమిప్రభుత్వం ఉన్న ఏపీలో 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయించిన తర్వాత తెలంగాణలో డిమాండ్ చేస్తే బాగుంటుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రామచందర్‌రావు, ఆర్.కృష్ణయ్యలకు సూచిస్తున్నట్లు సీఎం తెలిపారు.

గత ప్రభుత్వం బకాయిలే తమకు భారంగా మారాయని, అయినా అన్ని సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని సీఎం అన్నారు. భవిష్యత్తులో ఏ సంవత్సరానికి సంబంధించిన ఫీజుల మొత్తం అదే సంవత్సరంలో పూర్తిగా చెల్లిస్తామని, అడ్వాన్స్‌డ్‌గా బ్యాంక్ ఖాతాల్లో వేస్తామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రూ.2,200 నుంచి రూ.2,400 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కుఅవసరమవుతాయని సీఎం అన్నారు.

## కాంగ్రెస్–ఎంఐఎం అక్రమ ఓటు బ్యాంక్ రాజకీయాలను సహించం

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదకరమని విమర్శించారు. ఓటు హక్కు భారత పౌరులకు మాత్రమే చెందుతుందని, అక్రమ చొరబాటుదారులను ఓటర్ల జాబితాలో చేర్చే ప్రయత్నాలను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని స్పష్టం చేశారు. దక్షిణ తెలంగాణతో పాటు రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ వేగంగా విస్తరిస్తోందని, త్వరలో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల జనసంఘ్ సీనియర్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రాంచందర్‌రావు, పార్టీ కోసం దశాబ్దాలుగా సేవలందించిన కార్యకర్తలను సన్మానించడం గర్వకారణమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను నిరాశపరుస్తోందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో సుమారు 20 లక్షల మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టీజీపీఎస్సీ నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం చోటుచేసుకుందని, పరీక్షలకు సంబంధించిన ఒరిజినల్ ఓఎంఆర్ జవాబు పత్రాలు రోడ్డుపై కనిపించడం అత్యంత ఆందోళనకరమని రాంచందర్ రావు పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ద్వారా ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోలేదని, టీజీపీఎస్సీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి ఉద్యోగ నియామకాలను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ నిరుద్యోగ యువతకు న్యాయం చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలు చేయడం కంటే రాష్ట్రంలోని విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. దేశ సమగ్రతను దెబ్బతీసే విభజన రాజకీయాలను ప్రజలు తిప్పికొట్టాలని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ భద్రత, అభివృద్ధే బీజేపీ లక్ష్యమని రాంచందర్ రావు తెలిపారు. దేశసేవ చేయాలనే సంకల్పంతో బీజేపీలో చేరుతున్న అధికారులు, మేధావులు, యువతకు పార్టీ స్వాగతం పలుకుతోందని పేర్కొంటూ, ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## రైతులకు బకాయిలు వెంటనే చెల్లించాలి

(మొదటి పేజీ తరువాయి)

సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో బకాయిల చెల్లింపులపై మంత్రి తుమ్మల వివరణ కోరగా, గత ఏడాదికి సంబంధించిన బకాయిలన్నింటినీ ఈ ఏడాది ఆగస్టు నెలలోపు పూర్తిగా చెల్లిస్తామని సీడ్ కంపెనీల ప్రతినిధులు హామీ ఇచ్చారు. ప్రస్తుతం విత్తన నిల్వలు అధికంగా ఉండటంతో పాటు ఆర్థిక ఒత్తిళ్లు ఉన్నప్పటికీ రైతులకు, ఆర్గనైజర్లకు చెల్లింపులు చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. అవసరమైతే బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని అయినా బకాయిలు చెల్లిస్తామని, ఈ ఏడాది చెల్లింపులను ఆగస్టు నుంచి ప్రారంభించి డిసెంబర్ నెలాఖరులోగా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సీడ్ కంపెనీలు కేవలం లాభాపేక్షతో కాకుండా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలని సూచించారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా ఆర్గనైజర్లతో సమన్వయం చేసుకోవాలని కోరారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, కంపెనీలు లేదా ఆర్గనైజర్ల నిర్లక్ష్యం వల్ల రైతులు నష్టపోయే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ రాకూడదన్నారు. పెండింగ్ బకాయిల చెల్లింపులను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని, రైతులకు సకాలంలో డబ్బులు అందేలా స్పష్టమైన కార్యాచరణ అమలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, వ్యవసాయశాఖ కార్యదర్శి, వ్యవసాయశాఖ డైరెక్టర్, సీడ్ కంపెనీ అసోసియేషన్ ప్రతినిధులు, పత్తి విత్తనోత్పత్తి కంపెనీల ప్రతినిధులు, ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

## హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు

హైదరాబాద్, జులై28 (వార్త వేదిక సూర్య):

హైడ్రాపై బీజేపీ, బీఆరఎస్ కుట్రలు చేస్తున్నాయని, హైడ్రాపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, రాజకీయ ప్రయోజనాల కోసమే వ్యతిరేక ప్రచారం జరుగుతోందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న సంస్థ హైడ్రా అని, అందుకే సాధారణ ప్రజలు దీనిని స్వాగతిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హైడ్రాకు మద్దతుగా ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలు నిర్వహించడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ చర్యలకు ప్రజల నుంచి వస్తున్న మద్దతును చూసి కొందరు రాజకీయ పార్టీలు అసహనం వ్యక్తం చేస్తున్నాయని విమర్శించారు. హైడ్రాను అడ్డుకునేందుకు రాజకీయ ప్రయోజనాల కోసమే కొందరు కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ, బీఆరఎస్ కలిసి హైడ్రాపై కుట్రలు చేస్తున్నాయన్నారు. కోర్టు వ్యవస్థపై ప్రభుత్వానికి పూర్తి గౌరవం ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. హైడ్రాకు సంబంధించిన పూర్తి తీర్పు ఇంకా వెలువడలేదని, తుది తీర్పు వచ్చిన తర్వాత ప్రభుత్వం చట్టపరంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రభుత్వం తరఫున చెప్పాల్సిన అన్ని అంశాలనూ కోర్టు ముందే వివరిస్తామని, న్యాయ పక్రియను పూర్తిగా గౌరవిస్తామని చెప్పారు. అయితే కోర్టు తీర్పు పూర్తిగా రాకముందే కొన్ని రాజకీయ పార్టీలు, ముఖ్యంగా బీఆరఎస్ సోషల్ విడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. వాస్తవాలు బయటకు వచ్చే వరకూ ప్రజలు పుకార్లను నమ్మవద్దని,



అధికారిక సమాచారం ఆధారంగానే స్పందించాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. నీట్ పరీక్ష అనేది కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. విద్యార్థుల నిరసనలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వారి ఆకాంక్షలకు చెంపపెట్టులాంటిదని విమర్శించారు. ప్రధాని నివాసం ముందు రాహుల్ గాంధీ చేపట్టిన నిరసనతో ఈ ఉద్యమం మరింత ఉధృతమైందని చెప్పారు. కాంగ్రెస్ చేపట్టిన ఉద్యమాల వల్లే దేశవ్యాప్తంగా నిరసనలు విస్తరించాయని పేర్కొన్నారు. ఎనఎస్‌యఐ, యత్ కాంగ్రెస్ నాయకుల్లో 90 శాతం మంది జెన్'జీ యువతేనని శ్రీధర్‌బాబు తెలిపారు. యువత ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే నాయకత్వం సీఎం రేవంత్ రెడ్డిదని కొనియాడారు. జెన్'జీతో పోటీ పడే ఆలోచనా విధానం ఆయనకు ఉందన్నారు. రాష్ట్రంలో ఎవరు మంత్రులు కావాలన్నది కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు.

## సాంకేతిక పరిశ్రమలకు అనుకూల వాతావరణం

న్యూఢిల్లీ: అత్యాధునిక సాంకేతిక పరిశ్రమలు, స్టార్టప్‌ల ఏర్పాటుకు అనుకూల వాతావరణం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. స్కైరూట్ ఏరోస్పేస్ సహ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి పవన్ కుమార్ చందన, సహ వ్యవస్థాపకుడు, ముఖ్య నిర్వహణ అధికారి నాగ భరత్ డాకా ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. భారతదేశంలోనే ప్రైవేటు రంగం అభివృద్ధి చేసిన తొలి ఆర్బిటల్'క్లాస్ ప్రయోగ వాహనం విక్రమ్'1ను విజయవంతంగా ప్రయోగించిన తీరును వారు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ విజయంతో అమెరికా, చైనా తర్వాత ప్రైవేటు రంగం ద్వారా ఆర్బిటల్ ప్రయోగ సామర్థ్యాన్ని సాధించిన ప్రపంచంలోని మడో దేశంగా భారత్ నిలిచిందని తెలిపారు. సమావేశంలో తెలంగాణలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏరోస్పేస్, అంతరిక్ష సాంకేతిక రంగాల పురోగతి, ఆవిష్కరణలు, అధునాతన తయారీ, పరిశోధన'అభివృద్ధి (ఆర్ అండ్ డీ), ప్రభుత్వం?ప్రైవేటు అంతరిక్ష పరిశ్రమల మధ్య సహకార అవకాశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా స్కైరూట్ ఏరోస్పేస్ వ్యవస్థాపకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. వారు సాధించిన విజయం భారతదేశాన్ని ప్రపంచ అంతరిక్ష రంగంలో మరింత ఉన్నత స్థాయికి తీసుకెళుతుందని ప్రశంసించారు.

## అమరావతిలో జెనోమిక్ సొల్యూషన్ సెంటర్

(మొదటి పేజీ తరువాయి)

రొమ్ము కాన్సర్ రో గుల కోసం అధునాతన జన్యు పరీక్షలు, బ యోమార్కర్ టెస్టింగ్ చేసేందుకు వీలుగా ఇం టిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్ సెంటర్‌ను ఆస్ట్రా జెనెకా ఏర్పాటు చేయనుంది. అమరావతి క్వాంటం వ్యాలీ' ఆస్ట్రా జెనెకా ఇండియా భాగస్వామ్యంతో ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అం కాలజీ చికిత్సా విధానాన్ని ప్రారంభించనున్నా రు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, నెక్స్ట్ జనరేష న్ సీక్వెన్సింగ్, ఆధునిక జన్యుచికిత్సా విధానా ల్ని వినియోగించి కాన్సర్ ప్రారంభదశలోనే గుర్తించి శరీర తత్వానికి అనుగుణంగా చికిత్స అందించేలా ఈ ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ విధానం ఉపకరించనుంది. ఊపిరితిత్తుల కాన్సర్ ను ముందుగా గుర్తించేందుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో కూడిన ఎక్స్ రే ఆధారిత వ్యవస్థను ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏర్పాటు చేయనుంది. తద్వారా రోగులను వేగంగా స్కీనింగ్, డయాగ్నోస్టిక్ సేవలు అందటం తో పాటు ఎలాంటి జాప్యం లేకుండా చికిత్స చేసేందుకు వీలుగా మార్గం సుగమం కానుంది.

### వైద్య రంగంలో పరిశోధనలకు క్వాంటంవ్యాలీ సేవలు

ప్రజలందరికీ అందుబాటులో అత్యాధునిక వైద్య సదుపాయాలను తీసుకురావటమే ఈ ఒప్పందం లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఫార్మా, బయోటెక్నాలజీ రంగాల్లో క్వాంటం పరిశోధనలు జరగాల్సి ఉందని సీఎం సూచించారు. కాలుష్యం లాంటి బాహ్య కారణాల వల్ల కూడా ప్రమాదకరమైన కాన్సర్ బారిన పడుతున్నారని... ముందే గుర్తించి చికిత్సలు అందించటం ద్వారా రోగులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. వైద్య రంగంలోని వ్యవస్థలు ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో పనిచేయాలని సీఎం సూచించారు. ఏపీలో సంజీవని ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలోని ప్రతీ పౌరుడి హెల్త్ ప్రొఫైల్ ను డిజిటల్ రికార్డులుగా మారుస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. వైద్యారోగ్య రంగంలో మరింత వేగంగా ట్రాన్స్‌ఫర్మేషన్ జరగాల్సి ఉందని తెలిపారు. కేన్సర్‌తో పాటు ఇతర వ్యాధులపై కూడా అమరావతి క్వాంటం వ్యాలీ నుంచి విస్తృతంగా పరిశోధనలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ జి.సాయి ప్రసాద్, ఆస్ట్రాజెనెకా ఇండియా ఎండీ ఏ. ప్రవీణ్ రావు , స్టాండ్ లైఫ్ సైన్సెస్, క్యూర్ ఏఐ సంస్థల ప్రతినిధులు, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## భూ వివాదాల్లేని తెలంగాణే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

2,240 గ్రామాల్లో రీ-సర్వే కొనసాగుతోందని, ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతికతతో శాస్త్రీయ పద్ధతిలో సర్వే నిర్వహించాలని, కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షిస్తూ వారానికోసారి పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. నక్షాలు లేని 373 గ్రామాల్లో కూడా రీ-సర్వే వేగంగా పూర్తి చేయాలని, ముందుగా పట్టాదారులకు నోటీసులు జారీ చేసి, ప్రభుత్వ భూములు, గ్రామకంఠం హద్దులు గుర్తించిన అనంతరమే సర్వే చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి సంతృప్తే ప్రధానంగా సర్వే నిర్వహించాలని మంత్రి స్పష్టం చేశారు. అదే రోజు సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెద్ది సుదర్శన్ రెడ్డిని మంత్రి పొంగులేటి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వైద్యులతో మాట్లాడి చికిత్స పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెబుతూ, అత్యుత్తమ వైద్య సేవలు అందుతున్నాయని, పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాకుండా కుటుంబ జీవనాధారమని పేర్కొన్న మంత్రి పొంగులేటి, రీ-సర్వే పూర్తయిన అనంతరం భూ రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు మరింత పారదర్శకంగా, వేగవంతంగా జరుగుతాయని తెలిపారు. అధికారులు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ విధిగా కాకుండా ప్రజల జీవితాలను ప్రభావితం చేసే కీలక బాధ్యతగా భావించి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రజల సమస్యలు, సంక్షేమమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అవసరమైన సమయంలో ప్రజలకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యతగా కొనసాగుతుందని మంత్రి పేర్కొన్నారు.






## రంగారెడ్డి జిల్లా పేరును జ్యోతిరావు పూలే--అంబేడ్కర్ జిల్లాగా మార్చాలి: చిలకమర్రి నరసింహ డిమాండ్

రాజేంద్రనగర్, జులై 28 ( వార్త వేదిక సూర్య ) :




రంగారెడ్డి జిల్లా పేరును మార్చి జ్యోతిరావు పూలే--అంబేడ్కర్ జిల్లాగా నామకరణం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు, ఆల్ ఇండియా బహుజన సత్తా అధ్యక్షుడు, పూలే--అంబేడ్కర్ మిషన్ నేషనల్ కోఆర్డినేటర్ చిలకమర్రి నరసింహ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. హైదరాబాద్ జిల్లా నుంచి 1978లో విడదీసి రంగారెడ్డి జిల్లాగా పేరు మార్చారని, ప్రస్తుతం జిల్లాలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, ముస్లింలు అధిక సంఖ్యలో నివసిస్తున్నందున వారి ఆత్మగౌరవాన్ని ప్రతి బింబించేలా జిల్లాకు జ్యోతిరావు పూలే--అంబేడ్కర్ పేరు పెట్టాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలో భూ పంపిణీ, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై బహుజన వర్గాలు వెనుకబాటుకు గురయ్యాయని ఆయన పేర్కొన్నారు. ముస్లిం కుటుంబాలకు సంబంధించిన భూ వివాదాలు దశాబ్దాలుగా పరిష్కారం కాకపోవడంతో అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఆత్మగౌరవంతో జీవించాలంటే బహుజన వర్గాలు రాజకీయంగా బలోపేతం కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్న నరసింహ, రంగారెడ్డి జిల్లా పేరును జ్యోతిరావు పూలే--అంబేడ్కర్ జిల్లాగా మార్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలని కోరారు. అలాగే ఈ డిమాండ్ సాధన కోసం బహుజనులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ భద్రత తగ్గింపుపై బీఆర్ఎస్ అభ్యంతరం

**- బుల్లెట్‌ప్రూఫ్ వాహనం పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కురువ విజయ్ కుమార్**

రాజేంద్రనగర్, జులై 28 ( వార్త వేదిక సూర్య ) :



బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు కేటాయించిన బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని ఉపసంహరించుకోవడం రాజకీయ కక్షసాధింపులో భాగమేనని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డా. కురువ విజయ్ కుమార్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను నిరంతరం ప్రశ్నిస్తున్న నాయకుడిపై ఈ చర్య తీసుకోవడం అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని విమర్శించే గొంతుకలను భయపెట్టే ప్రయత్నంగా భద్రత తగ్గింపును చూస్తున్నామని ఆయన అన్నారు. ప్రజా నాయకుల భద్రతతో రాజకీయాలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు గతంలో ఉన్న బుల్లెట్‌ప్రూఫ్ వాహనం, భద్రతను వెంటనే పునరుద్ధరించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో గన్‌మెన్ల భద్రతను కూడా తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ చర్యను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని డా. కురువ విజయ్ కుమార్ తెలిపారు.

## బోనాల పండుగకు ముందే పోచమ్మ ఆలయ రహదారి పూర్తి చేయాలి: బీఆర్ఎస్

రాజేంద్రనగర్, జులై 28 ( వార్త వేదిక సూర్య ) :



శంషాబాద్ డివిజన్‌లోని పోచమ్మ ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారిని బోనాల పండుగకు ముందే వెట్ మిక్స్‌తో శాశ్వతంగా మరమ్మతులు చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఈ నెల 9న జోనల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు . అప్పట్లో అధికారులు పనులను అత్యవసరంగా చేపడతామని హామీ ఇచ్చినా, ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని పేర్కొన్నారు.దీంతో సంబంధిత అధికారులను మరోసారి సంప్రదించిన శంషాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి, గ్రావెల్‌తో తాత్కాలిక మరమ్మతులు కాకుండా వెట్ మిక్స్‌తో శాశ్వతంగా రహదారిని లెవెలింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై అధికారి కిష్టప్ప సానుకూలంగా స్పందించి, ఒకటి, రెండు రోజుల్లో వెట్ మిక్స్‌తో మరమ్మతు పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ ఆలయానికి భారీ సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రహదారి మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని శంషాబాద్ డివిజన్ బీఆర్ఎస్ డిమాండ్ చేశారు.

# ఓటు హక్కు పరిరక్షణకు ఎస్ఐఆర్‌లో ప్రతి ఓటరు భాగస్వామి కావాలి: తూర్ల వీరేందర్ గౌడ్




రాజేంద్రనగర్, జులై 28 ( వార్త వేదిక సూర్య ) :

ప్రజాస్వామ్యాన్ని కాపాడే అత్యంత విలువైన హక్కు ఓటు హక్కు అని, ప్రతి ఓటరు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని తమ ఓటును భద్రపరచుకోవాలని రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి తూర్ల వీరేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. హైదర్‌గూడలోని డోనాల్డ్ స్కూల్‌లో బూత్ నంబర్లు 238, 239, 240, 241లకు సంబంధించి భారతీయ జనతా పార్టీ ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు ఎన్యుమరేషన్ ఫారాన్ని సకాలంలో నింపి సమర్పించాలని సూచించారు. చివరి రోజు వరకు వేచి ఉండకుండా ముందుగానే ఫారాలు సమర్పిస్తే ఇబ్బందులు తప్పుతాయని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారం అందని వారు ఓటర్ గుర్తింపు కార్డు లేదా ఆధార్ కార్డుతో హెల్ప్‌డెస్క్‌ను సంప్రదిస్తే, సంబంధిత బీఎల్ఓ వివరాలను యాప్ ద్వారా గుర్తించి అందజేస్తామని చెప్పారు. ఫారం సమర్పించకపోతే ఓటరు జాబితా నుంచి పేరు తొలగిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ఆగస్టు 10 తర్వాత మార్పులు, చేర్పులు, సవరణలు చేసుకునే అవకాశం ఇప్పటికే ఫారాలు సమర్పించిన వారికి మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో నారగూడెం మల్లారెడ్డి, పొన్నమోని మల్లేష్ యాదవ్, సాబాద విజయ్ కుమార్, సాబాద స్వప్న, గౌరిగే రాజు, పొట్ట గాయత్రి, అనిల్ కుమార్, కాకులారం కృష్ణ, సాయి యాదవ్, నారగూడెం సోమ్‌నాథ్ రెడ్డి, తాటి రాజు, మల్లేష్ చారి, ఎల్. వెంకటేష్, కైల రవీందర్ రెడ్డి, ఎస్. భజరంగ్ రెడ్డి, డి. రాములు, సులిగే శ్రీనివాస్, మొంద్ర అయిలయ్యతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ తహశీల్దార్ కార్యాలయంలో సర్వపక్ష ప్రతినిధుల సమావేశం

**- ఓటర్ల వివరాల కంప్యూటరీకరణ వేగవంతం చేయాలి: సహాయ ఓటర్ల నమోదు అధికారి, తహశీల్దార్ బొమ్మ రాములు పిలుపు**

**- 86 పోలింగ్ కేంద్రాల పరిధిలో 1,07,441 మంది ఓటర్ల గుర్తింపు**

**- ఇంకా 47,714 మంది ఓటర్ల వివరాల నమోదు పెండింగ్**

రాజేంద్రనగర్, జులై 28 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని లక్ష్మీగూడ, మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్, గగన్‌పహాడ్, శాస్త్రిపురం మరియు బుద్వేల్ ప్రాంతాల ఓటర్ల జాబితా సవరణ, క్రమబద్ధీకరణపై స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ప్రాముఖ్యత కలిగిన సర్వపక్ష సమావేశం నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ సహాయ ఓటర్ల నమోదు అధికారి (ఎ.ఇ.ఆర్.ఓ) మరియు మండల కార్యనిర్వహణాధికారి (తహశీల్దార్) బొమ్మ రాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అన్ని ప్రధాన రాజకీయ పార్టీల నియోజకవర్గ ప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బొమ్మ రాములు మాట్లాడుతూ.. సంబంధిత ఆరు ప్రాంతాల పరిధిలో మొత్తం 86 పోలింగ్ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని, వాటి పరిధిలో మొత్తం 1,07,441 మంది ఓటర్లు నమోదు కాబడి ఉన్నారని వివరించారు. ఓటర్ల జాబితాను పారదర్శకంగా, సరికొత్తగా తీర్చిదిద్దే ప్రక్రియలో భాగంగా వివరాల కంప్యూటరీకరణ (డిజిటైజేషన్) వేగంగా జరుగుతోందన్నారు. నమోదు వివరాల పురోగతి: ?పూర్తయిన కంప్యూటరీకరణ : ఇప్పటివరకు 53,264 మంది ఓటర్ల వివరాలను విజయవంతంగా కంప్యూటరీకరించడం పూర్తయింది. ?పెండింగ్‌లో ఉన్న నమోదు: ఇంకా 47,714 మంది ఓటర్లకు సంబం ధించిన వివరాల నమోదు ప్రక్రియ పూర్తికావాల్సి ఉంది. పెండింగ్‌లో ఉన్న ఓటర్ల జాబితా మరియు కేంద్రాల వారీ వివరాలకు సంబంధించిన సమగ్ర నివేదికను సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల నాయకులకు అధికారికంగా అందజేసినట్లు తహశీల్దార్ తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాల సేకరణకు సహకరించాలి : ఇంకా తమ ఓటర్ వివరాల సేకరణ పత్రాలు (ఎన్యూమరేషన్ ఫారాలు) పూర్తి చేసి ఇవ్వని అర్హులైన ఓటర్లను గుర్తించి, వారిచేత వెంటనే ఫారాలను పూర్తి చేయించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఆయన కోరారు. ఆ పత్రాలను సత్వరమే సంబంధిత పోలింగ్ కేంద్ర స్థాయి అధికారులకు (బి.ఎల్.ఓలకు) అందజేసేలా నాయకులు క్షేత్రస్థాయిలో చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ?పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణపై చర్చ: దీంతో పాటు ఓటర్లకు సౌకర్యవంతంగా ఉండేలా పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ (రేషనలైజేషన్) ప్రక్రియపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. భౌగోళిక పరిస్థితులు, ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా కేంద్రాల ఏర్పాటుపై నాయకుల అభిప్రాయాలను స్వీకరించారు. ?అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ వివరాల సేకరణ పత్రాలను బి.ఎల్.ఓలకు అందజేసి, ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన తమ ఓటు హక్కును భద్రపరుచుకోవాలని తహశీల్దార్ బొమ్మ రాములు కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్. వెంకటేష్, ధనుంజయ్, అకేం రాఘవేందర్ యాదవ్, బొల్ల వెంకటేష్, సంతోష్ గౌడ్, మైసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,ని కలిసిన మహేశ్వరం నాయకులు

మహేశ్వరం జులై 28 వార్త వేదిక సూర్య

మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్చార్జి పట్లోళ్ల కార్తిక్ రెడ్డి,ని మహేశ్వరం గ్రామంలో వచ్చేనెల ఆగస్టు 2న ఆదివారం రోజున జరగబోయే మహంకాళి అమ్మవారి బోనాల సందర్భంగా నగరంలోని మహేశ్వరం ముదిరాజ్ సంఘం, కురుమ సంఘం నాయకులు కలిసి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,కి, బిఆర్ఎస్ ఇంచార్జి కార్తీక్ రెడ్డి,కి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు, ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు కురుమ సంఘం సభ్యులు పాల్గొనరు,



# ఇస్తేమా మహాసభలో మాజీ మంత్రులు



**జలపల్లి షాహీన్‌నగర్ మర్కజ్‌లో ప్రత్యేక దువాల్లో పాల్గొన్న హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డి , శ్రీనివాస్ గౌడ్**

మహేశ్వరం, జులై 28: వార్త వేదిక సూర్య

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జలపల్లి సర్కిల్ షాహీన్‌నగర్ మర్కజ్‌లో నిర్వహిస్తున్న ఇస్తేమా మహాసభలో మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్కజ్‌కు చేరుకున్న నాయకులకు ముస్లిం మత పెద్దలు, నిర్వాహకులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం మత పెద్దలను కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రులు, ప్రత్యేక దువాల్లో పాల్గొన్నారు. దేశంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వం మరింత బలోపేతం కావాలని, ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని అల్లాహ్‌ను ప్రార్థించారు.ఇస్తేమా మహాసభకు తెలంగాణలోని వివిధ జిల్లాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా వేలాది మంది ముస్లిం సోదరులు, ఉలేమాలు, మత పెద్దలు తరలివచ్చారు. ఖురాన్ సందేశాలు, మత బోధనలు, ప్రత్యేక దువాలు, ఆధ్యాత్మిక ప్రసంగాలతో మర్కజ్ పరిసరాలు భక్తిమయ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. దువాల్లో పాల్గొన్న భక్తులు దేశ ప్రజల సంక్షేమం, శాంతి, ఐక్యత కోసం ప్రార్థనలు చేశారు.మహాసభకు మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేయగా, వాటిని మాజీ మంత్రులు పరిశీలించి అభినందించారు.ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధల మధ్య కొనసాగిన ఇస్తేమా మహాసభ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది. సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవం, ఐక్యతను చాటిచెప్పే వేదికగా ఇస్తేమా మహాసభ కొనసాగుతోందని కార్యక్రమానికి హాజరైన పలువురు అభిప్రాయపడ్డారు.



## కూరగాయల మార్కెట్ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాలు

రాజేంద్రనగర్, జులై 28 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ కూరగాయల మార్కెట్‌లో నెలకొన్న ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలపై మార్కెట్ కమిటీ చైర్మన్ సుభాష్ రెడ్డి, కృష్ణారెడ్డి, రమేష్‌తో పాటు మార్కెట్ ఆర్థిదారుల సంఘం సభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిని సానుకూలంగా స్వీకరించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో, ట్రాఫిక్ సీఐతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. రైతులు, వ్యాపారులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు మెరుగుపరచాలని సూచించారు.

ఎమ్మెల్యే వెంటనే స్పందించి చర్యలు చేపట్టడంతో మార్కెట్ ఆర్థిదారుల సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దూడల వెంకటేష్ గౌడ్, మేకల వెంకటేష్ ముదిరాజ్, సతీష్ రెడ్డి, సతీష్, సంజీవ్, దేవేందర్, బన్నీ, లింగం తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికుల వేతనాలు తక్షణమే పెంచాలి: వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్

రాజేంద్రనగర్, జులై 28 ( వార్త వేదిక సూర్య ) :



పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికుల వేతనాలను పెంచాలని తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ అండ్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులు అధికంగా బడుగు, బలహీన వర్గాలకు చెందినవారని, పెరుగుతున్న జీవన వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని వారి వేతనాలను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి పి. నరసింహులు, అశోక్, లాలప్ప, జె. వెంకటేష్, పి. వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## పేదల కాలనీలో రోడ్డు కబ్జా యత్నం అడ్డుకోవాలి: సీపీఎం డిమాండ్

రాజేంద్రనగర్, జులై 28 ( వార్త వేదిక సూర్య) :



గండిపేట మండలం నార్సింగి పుప్పాలగూడ పరిధిలోని నెమలి నగర్ రాజీవ్ గృహకల్ప కాలనీలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ఓ ప్రైవేట్ నిర్మాణ సంస్థ అక్రమంగా ధ్వంసం చేసి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తోందని సీపీఎం గండిపేట మండల కమిటీ సభ్యుడు జి. నాగేష్ గౌడ్ ఆరోపించారు. కాలనీలో పేదల కోసం పోరాడి ఏర్పాటు చేసిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాలు, మంచినీటి సౌకర్యాలను దెబ్బతీస్తూ ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. స్థానికులు అడ్డుకుంటే బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. జీహెచ్ఎంసీ, రెవెన్యూ, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినా తగిన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆర్డీవో, ఎమ్మార్వో, ఇతర ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ప్రభుత్వ భూమి, కాలనీ రోడ్డును రక్షించాలని, రోడ్డు ధ్వంసానికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎం. అశోక్, రఘు, ఈశ్వర్, లక్ష్మణ్, తోఫిక్‌తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. స్వర్ణకుమారి ఆకస్మిక తనిఖీ.. పెద్ద అంబర్‌పేటలో కుష్ఠ సర్వే

రాజేంద్రనగర్, జులై 28 ( వార్త వేదిక సూర్య ) :



అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్ద అంబర్‌పేట శాంతినగర్ (లెప్రసి కాలనీ)లో ఇంటింటికీ వెళ్లి కుష్ఠ వ్యాధి సర్వే నిర్వహించారు. ఈ సర్వేను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి స్వర్ణకుమారి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పాపారావు ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.అధికారులు ఇంటింటికీ వెళ్లి బాధితులను కలుసుకుని కుష్ఠ వ్యాధి లక్షణాలు, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు, సంక్షేమ పథకాలపై వివరించి, అవసరమైన వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో కొత్తగా కుష్ఠ వ్యాధి లక్షణాలు లేదా మచ్చలు కనిపించిన వారు వెంటనే వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని కాలనీ ప్రతినిధి ఏపీఏఎల్ రమేష్‌కు అధికారులు సూచించారు. ఈ సర్వేలో అబ్దుల్లాపూర్‌మెట్ వైద్యాధికారి ప్రియాంక, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కమ్యూనిటీ హెల్త్ అధికారి రామయ్య, ఇన్‌చార్జి పారామెడికల్ అధికారి లింగా నాయక్, డిప్యూటీ పారామెడికల్ అధికారులు శాంతిరాజ్, సరళ, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సుదర్శన్, ఎంపీహెచ్ఈఓ లక్ష్మీనారాయణతో పబ్లిక్ హెల్త్ మేనేజర్ గౌరి పాటు ఆరోగ్య సహాయకులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 70
బుధవారం
29, జులై 2026



## పొన్నాడ సుబ్రహ్మణ్యం ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపిన : దేప భాస్కర్ రెడ్డి

మహేశ్వరం జూలై 28వార్త వేదిక సూర్య

తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన పొన్నాడ సుబ్రహ్మణ్యం ప్రసాద్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిశారు,ఈ సందర్భంగా పొన్నాడ సుబ్రహ్మణ్యం ప్రసాద్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఆయన, సమాజంలోని నిరుపేద బ్రాహ్మణ కుటుంబాల సంక్షేమానికి, వారి పురోగతికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు,ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పందుల వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, జ్ఞానేశ్వర్ యాదవ్,అక్బర్, నవి, శ్రీమన్నారాయణ, భాస్కర్, రఘు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రపంచ హెపటైటిస్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**- ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ స్వర్ణ కుమారి పిలుపు**

రాజేంద్రనగర్, జులై 28 ( వార్త వేదిక సూర్య ) :




ప్రపంచ హెపటైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెపటైటిస్ వ్యాధిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి మాట్లాడుతూ, హెపటైటిస్ అనేది కాలేయాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే వ్యాధి అయినప్పటికీ, సకాలంలో పరీక్షలు, చికిత్స, హెపటైటిస్--బి టీకా ద్వారా పూర్తిగా నియం త్రించవచ్చని తెలిపారు. పరిశుభ్రమైన ఆహారం, స్వచ్ఛమైన తాగునీరు వినియోగించడం, సురక్షిత రక్త మార్పిడి, సురక్షిత ఇంజెక్షన్ల వినియోగం వంటి జాగ్రత్తలు పాటించడం ద్వారా హెపటైటిస్‌ను నివారించవచ్చని చెప్పారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా పరీక్షలు చేయించుకుని అవసరమైన వైద్య సేవలు పొందాలని ప్రజలకు సూచించారు. హెపటైటిస్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ రాకేష్, డాక్టర్ జ్యోతిబాయి, డాక్టర్ సమీనా, డాక్టర్ రేఖతో పాటు వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొని హెపటైటిస్ వ్యాధి లక్షణాలు, నివారణ, చికిత్స, టీకాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం సమాచార కరపత్రాలను పంపిణీ చేసి ఆరోగ్య ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఈ-శ్రమ్ కార్డుల పంపిణీ

**కేంద్ర ప్రభుత్వ పథకాలతో కార్మిక కుటుంబాలకు ఆర్థిక భద్రత**

**జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

కూకట్‌పల్లి, జూలై 28 (వార్త వేదిక సూర్య) :



భవన నిర్మాణ కార్మికులు, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హులైన కార్మికుడికి చేరేలా జనసేన పార్టీ కృషి చేస్తోందని కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్ట్ ఎమ్మెల్యే, పార్టీ జాయినింగ్ కమిటీ సభ్యుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని ఏ.వి.బి.పురంలో గత రెండు వారాలుగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక నమోదు కార్యక్రమంలో లేబర్ కార్డులు, ఈ-శ్రమ్ కార్డులు నమోదు చేసుకున్న భవన నిర్మాణ కార్మికులు, ఇతర అసంఘటిత రంగ కార్మికులకు శ్రామిక గుర్తింపు కార్డులను ప్రేమ కుమార్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ-శ్రమ్ కార్డు ద్వారా అసంఘటిత రంగ కార్మికుల వివరాలు ప్రభుత్వ పరిధిలోకి వస్తాయని, వివిధ సంక్షేమ పథకాల అమలులో వారికి ప్రాధాన్యత లభిస్తుందని తెలిపారు. అలాగే లేబర్ కార్డుల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీమా సదుపాయాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న పథకాలు వారి కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పిస్తున్నాయని పేర్కొన్న ప్రేమ కుమార్, ప్రతి కార్మిక కుటుంబానికి జనసేన పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. కార్మికులు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన పెంపొందించుకుని అర్హత మేరకు అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందాలని సూచించారు. కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు వారి జీవనోపాధి మెరుగుదలకు జనసేన పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి నమోదు శిబిరాలు, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, ఏ.వి.బి.పురం జనసైనికులు టి. ప్రసాద్ రావు, వై. దనుజయ్, బి. రాము, జి. దుర్యోదన, డి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ-శ్రమ్, లేబర్ కార్డులను స్వీకరించి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్ఐఆర్ గడువు సమీపిస్తోంది



**అర్హులైన ఓటర్లందరూ వెంటనే దరఖాస్తులు సమర్పించాలి: ఎమ్మార్వో చిన్నప్పల నాయుడు**

**ఆగస్టు 3తో ముగియనున్న ఎస్ఐఆర్ గడువు**

మహేశ్వరం, జులై 28: వార్త వేదిక సూర్య

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం గడువు ఆగస్టు 3తో ముగియనున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి ఓటరు ఆలస్యం చేయకుండా దరఖాస్తు ఫారాలు సమర్పించాలని మహేశ్వరం తహసీల్దార్ (ఎమ్మార్వో) చిన్నప్పలనాయుడు సూచించారు. గడువు సమీపిస్తున్న వేళ గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించి, ఇంకా దరఖాస్తులు సమర్పించని ఓటర్లతో ఫారాలు వెంటనే పూర్తి చేయించాలని సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, బీఎల్‌వోలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.మహేశ్వరం మండల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బందితో కలిసి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిపై ఎమ్మార్వో సమీక్ష నిర్వహించారు. గడువు ముగిసేందుకు కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో ఇప్పటికీ దరఖాస్తులు సమర్పించని అర్హులైన ఓటర్లను గుర్తించి, వారితో వెంటనే ఫారాలు నింపించి సంబంధిత బీఎల్‌వోలకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గడువు చివరి రోజు వరకు వేచి ఉండకుండా సమీప బీఎల్ఓల వద్ద నుంచి దరఖాస్తు ఫారాలు తీసుకుని, అవసరమైన వివరాలు పూర్తి చేసి వెంటనే సమర్పించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.గ్రామాల్లో ప్రతి ఇంటికీ ఎస్ఐఆర్ ప్రక్రియపై సమాచారం చేరేలా సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు.అర్హులైన ఒక్క ఓటరు కూడా ఈ ప్రక్రియకు దూరం కాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు నమోదైన ఎస్ఐఆర్ పురోగతిని కూడా ఎమ్మార్వో వెల్లడించారు.సరూర్‌నగర్‌లో 42.16 శాతం, సరూర్‌నగర్ సర్కిల్-12లో 37.44 శాతం, బడంగ్‌పేట్ సర్కిల్-16లో 44.26 శాతం, బాలాపూర్‌లో 55.69 శాతం, జల్‌పల్లి సర్కిల్-17లో 58.18 శాతం, మహేశ్వరంలో 75.92 శాతం, కందుకూరులో 86.61 శాతం నమోదు అయినట్లు తెలిపారు.తక్కువ నమోదున్న ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు.సమావేశంలో ఆర్ఐలు రాజిరెడ్డి, విశ్వనాథ్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ భద్రతకు రాజ్యాంగబద్ధ రక్షణ కల్పించాలి

**ప్రజాస్వామ్య, చట్టబద్ధ మార్గాల్లో దేశవ్యాప్త ప్రజా చొరవకు పిలుపు**

రాజేంద్రనగర్, జులై 28 ( వార్త వేదిక సూర్య ) :

డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, ఐపీఎస్ (విరమణ) భద్రతకు సంబం ధించిన అంశంపై రాజ్యాంగబద్ధమైన ప్రజా చొరవను ప్రకటించారు. ఇటీవల ఆయనకు కల్పించిన భద్రతా ఏర్పాట్లు, బుల్లెట్‌ప్రూఫ్ వాహనం ఉపసంహరణపై వ్యక్తమవుతున్న ఆందోళనల నేపథ్యంలో, అందుబాటులో ఉన్న ప్రాణహాని సమాచారాన్ని సంబంధిత అధికారులు నిష్పాక్షికంగా, వాస్తవాధారాలతో పరిశీలించి, చట్టం మరియు అమలులో ఉన్న భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా తగిన రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రజా చొరవలో భాగంగా దేశవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ, ప్రజలు, విద్యార్థులు, మేధావులు, ప్రజాప్రతినిధులు, పౌర సమాజ సంస్థల అభిప్రాయాల సేకరణ, భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రి, సంబంధిత కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, న్యాయాధికారులకు రాజ్యాంగబద్ధ విజ్ఞప్తులు, భద్రతా అంశంపై నిపుణుల కమిటీ ఏర్పాటు, అలాగే అహింసాయుత, చట్టబద్ధ ప్రజాస్వామ్య కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ భద్రత అంశాన్ని ప్రజా ప్రయోజనానికి సంబంధించిన ముఖ్యమైన అంశంగా పరిగణించి, రాజ్యాంగ విలువలను పరిరక్షించే దిశగా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, ఐక్యతతో ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఒంటరివారు కాదు -- ఆయన భద్రత కోసం ప్రజల రాజ్యాంగబద్ధమైన గొంతుక ఒక్కటై నిలుస్తుంది అనే నినాదంతో ఈ ప్రజా చొరవను కొనసాగించ నున్నట్లు వెల్లడించారు. ఈ ప్రకటనను డాక్టర్ విజయార్య క్షత్రియ శాతవాహన, 2019 చేవెళ్ల లోక్‌సభ మాజీ అభ్యర్థి, బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి విడుదల చేశారు.

# అల్లాపూర్‌లో ఉర్దూ--తెలుగు పాఠశాలలు, కమ్యూనిటీ హాల్, బస్తీ దవాఖాన ఏర్పాటుకు చర్యలు తీసుకోండి



**జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కైతలాపూర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను స్థానిక నిరుపేదలకే కేటాయించాలి**

**స్థానికేతరుల కేటాయింపులపై విజిలెన్స్ విచారణ జరపాలని డిమాండ్‌లి**

కూకట్‌పల్లి, జూలై 28 (వార్త వేదిక సూర్య) :

కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పన, పేదల సంక్షేమమే లక్ష్యంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరిని కలిసి పలు కీలక అంశాలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్‌లోని సర్వే నంబర్--18లో ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఆ ప్రాంత ప్రజల విద్యా, వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉర్దూ మీడియం, తెలుగు మీడియం ప్రభుత్వ పాఠశాలలు, కమ్యూనిటీ (కమిటీ) హాల్, బస్తీ దవాఖాన నిర్మాణం చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. అదేవిధంగా, ఆ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణల నుంచి రక్షించేందుకు ప్రహరీ గోడ నిర్మించిన జిల్లా యంత్రాంగానికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్పందించిన కలెక్టర్ మనుచౌదరి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కైతలాపూర్ డబుల్ బెడ్‌రూమ్ గృహాల కేటాయింపుల అంశాన్ని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ గృహాలు స్థానిక పేద, నిరుపేద కుటుంబాలకు మాత్రమే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తులకు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి, కొందరు మంత్రులు, ప్రభుత్వ అధికారులు చేసిన సిఫార్సుల ఆధారంగా ఇళ్ల కేటాయింపులు జరిగితే అది స్థానిక నిరుపేదలకు తీవ్ర అన్యాయం అవుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే స్థానికేతరులకు జరిగిన కేటాయింపులను పునఃసమీక్షించి, అవసరమైతే వాటిని రద్దు చేసి, పూర్తి పారదర్శకతతో అర్హులైన స్థానిక పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. అలాగే ఈ కేటాయింపుల్లో ఏవైనా అవకతవకలు జరిగాయనే అనుమానాల నేపథ్యంలో విజిలెన్స్ విచారణ నిర్వహించాలని కూడా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై స్పందించిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి, ఎమ్మెల్యే ప్రస్తావించిన ప్రతి అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, సబియా గౌసిద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసిద్దీన్, సత్యం, వీరారెడ్డి, చాంద్, జావిద్, సంజీవ్, జ్ఞానేశ్వర్, శ్యాంసుందర్ రెడ్డి, సంజీవరెడ్డి, జుబేద్, రాము తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## ఓటర్ జాబితా సవరణ శిబిరానికి విశేష స్పందన

**ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలు భాగస్వాములు కావాలి: బీఆర్ఎస్ నాయకులు**

రాజేంద్రనగర్, జులై 28 ( వార్త వేదిక సూర్య ) :

రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలంటే ఓటర్లందరూ డిజిటలైజేషన్ ప్రక్రియకు సహకరించాలని బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు పిలుపునిచ్చారు. మంగ ళవారం పుప్పాలగూడ దుర్గా నగర్‌లో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) సహాయ శిబిరంలో మణికొండ, నెక్నంపూర్ డివిజన్‌లకు చెందిన పలువురు ఓటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓ) వివరాలను అందజేయడంతో పాటు, ఎన్యూమ రేషన్ దరఖాస్తు ఫారాల పూరణ, 2002 నాటి తమ లేదా కుటుంబ సభ్యుల ఓటరు వివరాల మ్యాపింగ్ ప్రక్రియలో ప్రజలకు పూర్తి సహాయ సహకారాలు అందించినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, సుమ నలిని, సుమన్, దేవిప్రియ, షేక్ ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సంతోషిమాత ఆలయంలో మహిళల ఆధ్యాత్మిక మహోత్సవం

సికింద్రాబాద్, జూలై 28(వార్త వేదిక సూర్య)



విశ్వహిందూ పరిషత్ నిర్వహిస్తున్న సామాజిక సమరసత అభియాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ విశ్వహిందూ పరిషత్ మహిళా కన్వీనర్ శ్రీమతి శోభారాణి ఆధ్వర్యంలో మంగళవారం మారేడ్పల్లి లేపాక్షి కాలనీలోని సంతోషిమాత ఆలయంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని సామూహిక సింధూర్ కుంకుమార్చన మరియు గోరింటాకు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయ పారాయణ బృందం అధ్యక్షురాలు కోషికే రాజశేఖర్ మరియు బసంత్ సహాని హాస్పిటల్స్ డైరెక్టర్ పద్మావతి, మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆషాఢ మాస వేడుకలను భక్తి భావంతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక సమరసత, సనాతన ధర్మ పరిరక్షణ, మహిళల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, విహెచ్‌పీ సభ్యులు ప్రశాంత్, విజయ, డివిజన్ అధ్యక్షురాలు భాగ్య, అలాగే సంగీత, రమణి, వర్ష, స్వాతి, సరిత, వరలక్ష్మి, లక్ష్మి, చంద్రకళ తదితరులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు మహిళా భక్తులు, విహెచ్‌పీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డ్ కి రావలసిన వేతనం ఇప్పించిన...

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**

కుత్బుల్లాపూర్ జూలై 28 (వార్త వేదిక సూర్య)




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల ఇండస్ట్రీలోని "శ్రీ శివశక్తి మేనేజ్మెంట్ సెక్యూరిటీ సర్వీస్ లో" సెక్యూరిటీ గార్డ్ కృష్ణారావు అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... ఏ కారణం లేకున్నా కానీ వేతనం ఇవ్వకుండా, సెక్యూరిటీ కృష్ణారావు నీ డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది... కృష్ణారావు గత సంవత్సరం డిసెంబర్ నెల వేతనం ఉండగా అవి ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ సెక్యూరిటీ గార్డ్ కృష్ణారావుని ఇబ్బంది పెడుతూ పంపించేవారూ, కార్మికుడు కృష్ణారావుకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు

రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ గార్డ్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి హుటాహుటిన, శ్రీ శివశక్తి మేనేజ్మెంట్ సెక్యూరిటీ సర్వీస్ వద్దకు వెళ్లి సెక్యూరిటీ గార్డ్ కృష్ణారావు కి రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, మొత్తం, గత సంవత్సరం ఒక్క నెల డిసెంబర్ వేతనం ఇప్పించడం జరిగింది... సెక్యూరిటీ గార్డ్ కృష్ణారావు మాట్లాడుతూ మాకు మా కుటుంబ సభ్యులకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, సుదర్శన్, జగన్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.



# నాగర్‌కర్నూల్



## రాబోయే స్థానిక, శాసనసభ, మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేస్తాం

### ఆదార్ పార్టీ అధ్యక్షులు ఈడ శేషగిరిరావు

నల్లగొండ బ్యూరో, జులై 28 (వార్తా వేదిక సూర్య )

రాబోయే స్థానిక, శాసనసభ, మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేస్తామని ఆదార్ పార్టీ అధ్యక్షులు ఈడ శేషగిరిరావు పేర్కొన్నారు. నల్గొండ పట్టణ కేంద్రంలోని గాంధీనగర్ యాదవ్ భవన్ లో జిల్లా ఆదార్ పార్టీ సమావేశము జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మా పార్టీ మహిళలకు 40% రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించిందని, మా పార్టీలో యువతకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించిందని, యువత రాజకీయాల్లోకి వచ్చి, రాష్ట్ర, దేశ భవిష్యత్తు దిశ నిర్దేశిత సూచించే ఆలోచన విధానం యువతకు ఉందని, యువత ప్రతి విషయంలో ముందు ఉంది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబోజీ బుడ్డయ్య రాష్ట్ర ఎస్టీ సెల్ చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు , నల్గొండ జిల్లా అధ్యక్షులు పోట్టబత్తుల సైదులు,అధర్ పార్టీ నల్గొండ పార్లమెంటు నియోజవర్గ అధ్యక్షులు సంకినాల హరినాథ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎం.ఎం.గౌడ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంటి కేశవ, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు యుగంధర్ గౌడ్,కొత్తగూడెం అధ్యక్షులు ప్రేమ్, కోదాడ ఇంచార్జ్ సైదులు, జనగామ జిల్లా అధ్యక్షులు వేముల రమేష్,ఖమ్మం జిల్లా అధ్యక్షులు కుక్కల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు తడి పంటల సాగు మేలు..

### రైతులు వరి పంటకు బదులు ప్రత్యామ్నయ పంటలు వేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, జులై 28 (వార్తా వేదిక సూర్య )

వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగు చేసే పంటల వైపు జిల్లా రైతులు మొగ్గు చూపాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన నల్లగొండ మండలం ,కంచనపల్లి గ్రామంలో కంది పంటను సాగు చేసిన రైతుల వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆరు తడి పంటలు సాగు చేస్తున్నందుకు రైతులను అభినందించారు. జిల్లా రైతులు వ్యవసాయ అధికారుల సూచనలను పాటిస్తూ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా కంది, పెసర, మినుము, నువ్వులు, జొన్న, సజ్జ వంటి ఆరుతడి పంటలను సాగు చేసి నీటి వినియోగాన్ని తగ్గిస్తూ స్థిరమైన ఆదాయాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ వానాకాలంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను సాగు చేయాలని , వరి పంటకు బదులు ప్రత్యామ్నయ పంటలు వేసుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు . ఈ మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు.

ఈ సందర్భంగా డ్రాగన్ ఫ్రూట్ రైతు అజేందర్ రెడ్డి, కంది రైతు దంపతులు అంజయ్య పార్వతమ్మ లను సన్మానించారు.

## వర్షాలు పడాలని బొడ్రాయికి నీలాభిషేకం

చిట్యాల జులై 28 వార్తా వేదిక సూర్య

ఎల్ నీనో ప్రభావం వలన వర్షాలు పడకపోవడంతో మంగళవారం చిట్యాల మండలం శంకరాపల్లి గ్రామంలో విపత్కర పరిస్థితుల్లో అనాది గా రాజుల కాలం నుండి వస్తున్న ఆచారం నాభి శిలా, బొడ్రాయ్ నీలాభిషేకం చేసేవారు. అలంటి బ్రాహత్ కార్యశీ సుంకేనపల్లి గ్రామం లో సర్పంచ్ ఆవుల సునీత, యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ మహిళా మణులందరు పాల్గొని బిందెలతో నీళ్లు పోసి బతుకమ్మ లు ఆడటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ కొసనం. శేఖర్, వార్డ్ సభ్యులు రజిని నాగవా చారీ, మాచగిరి, లింగస్వామి, లింగామయ్య, యాదమ్మ, రాజు, వెంకటేష్, సోనీ. మాజీ సర్పంచ్ కక్కిరేణి. బొందయ్యా గారు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం ఆ బాగావంతుని కృప వలన గ్రామం లో కుండపోత వర్షం కురవడం జరిగింది

## సీజనల్ వ్యాధులను ఎదుర్కోవడంలో వైద్య బృందాలు చురుకుగా వ్యవహరించాలి

నల్లగొండ బ్యూరో, జులై 28 (వార్తా వేదిక సూర్య )



సీజనల్ వ్యాధులను ఎదుర్కోవడంలో వైద్య బృందాలు ఎప్పటికప్పుడు చురుకుగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి జ్వరం, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటివి వస్తే తక్షణ చికిత్స అందించేందుకు మలేరియా, ఫీవర్ బృందాలు చురుకుగా పని చేయాలని చెప్పారు . రానున్న 2,3 రోజులు రాష్ట్రంలో అక్కడక్కడ అధిక వర్షపాతం నమోదయ్యే ఆస్కారం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు రాష్ట్ర విపత్తు నిర్వహణ సెక్రెటరీ తో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో వాతావరణ పరిస్థితిలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వాతావరణ పరిస్థితులను సమీక్షిస్తూ జిల్లాలో ఒకవేళ అధిక వర్షాలు నమోదైనట్లైతే ఎక్కడా రహదారి వ్యవస్థ దెబ్బతినకుండా ఆర్ అండ్ బి ,పంచాయతీరాజ్ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. జ్వరం, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులకు తక్షణ చికిత్స అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో మందుల అందుబాటు, చికిత్సలకు అవసరమైన ఏర్పాట్లపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో సమీక్షించారు. మలేరియా ప్రాజెక్ట్ అధికారులు క్షేత్రస్థాయిలో తిరగాలని, ప్రత్యేకించి మున్సిపాలిటీలపై దృష్టి సారించి ప్రతి మంగళ, బుధ, గురువారాలు మున్సిపాలిటీలలో పర్యటించాలని ,శుక్ర, శనివారాలు గ్రామపంచాయతీలలో పర్యటించాలని ఆదేశించారు. ఎక్కడైనా మలేరియా, టైఫాయిడ్, డెంగీ వంటి వ్యాధులు సోకితే తక్షణమే చికిత్స ప్రారంభించాలని చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్ కు జిల్లా రెవిన్యూ అధికారి దశరథ్ ,రోడ్లు, భవనాల శాఖ ఎస్ ఈ పున్న మోహన్, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ రాహుల్ ,జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, జిల్లా మలేరియా అధికారి, తదితరులు హాజరయ్యారు.

# ఆగస్టు 10 జైలు భరో జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య

నల్లగొండ బ్యూరో, జులై 28 (వార్తా వేదిక సూర్య )



క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10 న జరుగు జైల్ భరో ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. మంగళవారం నల్లగొండ పట్టణంలో చర్లపల్లి బొడ్రాయి దగ్గర సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 10 న జరుగు జైల్ భరో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూల, కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తుంది అని ఆయన అన్నారు ఎందరో పోరాటాల యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం సాగించిన కిట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా నేడు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు పోరాటాలకు సిద్ధమవుతా ఉన్నారని ఆయన అన్నారు. కిట్ ఇండియా స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకోవాలని అందుకోసం దేశవ్యాప్తంగా ఆగస్టు 10న జైల్ బరో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం 2005 రూపొందింది దీన్ని ప్రకారం వ్యవసాయ కూలీలకు కనీసం వంద రోజుల్లో పని కల్పించాలని ఈ పథకాన్ని వచ్చిందని అన్నారు.ఈ పథకాన్ని ఏటా 26 లక్షల కోట్ల పెంచాలని ఆందోళన జరుగుతుండగా కేంద్రం బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేయాలని మహాత్మా గాంధీ పేరుని తొలగించి విబిజి రాంజీ గా మార్పు చేయడం కాక రాష్ట్ర వాటా పది శాతం నుండి 40 శాతానికి పెంచడం ఘోరమని ఈ సందర్భంగా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు పేరు మారిస్తేనో జీవితాలు మారుతాయి కూలీలు పెరుగుతాయి అంటే ఇది పచ్చి అబద్ధమని కేంద్ర ప్రభుత్వం కష్టజీవులని మోసం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకి కొట్లాడి సాధించిన 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చడం, రైతులకి కనీస మద్దతు ధర లేకుండా చేయడం గోరమైన చర్యఅని అన్నారు. ఆగస్టు పదిన జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని కార్మికులు కష్టజీవులు రైతు కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ ఉపాధ్యక్షులు గౌరీదేవి మధుసూదన్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గంజి రాజేష్, జేరిపోతుల సైదులు, రామలింగం వెంకటయ్య శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలను తరిమికొడదాం

### - ఆగస్టు 10న 'జైల్ భరో'ను జయప్రదం చేయండి

### - నాంపల్లిలో కరపత్రం ఆవిష్కరించిన ప్రజా సంఘాల నాయకులు

నాంపల్లి, జూలై 28 (వార్త వేదిక సూర్య):



నల్గొండ జిల్లా నాంపల్లి మండలం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఆగస్టు 10న చేపడుతున్న 'జైల్ భరో' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సీఐటీయూ మండల కన్వీనర్ యేదుళ్ళ సునీత పిలుపునిచ్చారు. మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలో ఆగస్టు 10 'జైల్ భరో' నిరసన కార్యక్రమానికి సంబంధించిన ప్రచార కరపత్రాన్ని ప్రజా సంఘాల నాయకులతో కలిసి వారు ఆవిష్కరించారు. మోదీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుల అమూల్యమైన ప్రాణత్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్ర్యాన్ని, హక్కులను కేంద్రంలోని మోదీ ప్రభుత్వం విదేశీ కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెడుతోందని ఆరోపించారు. బ్రిటిష్ పాలకులను తరిమికొట్టిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై రైతులు, కార్మికులు, ప్రజలు ఏకమై పోరాడాలని కోరారు.

**కార్మికులు, రైతుల హక్కుల కాలరాపడమే ధ్యేయం**

గత 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని మండిపడ్డారు. నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికుల ప్రాథమిక హక్కులను కాలరాశారని విమర్శించారు. విద్యుత్ సవరణ చట్టం, కొత్త విత్తన చట్టాల ద్వారా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని దెబ్బతీస్తూ విబిజి రాంజీ పేరుతో తెచ్చిన కొత్త పథకం ద్వారా దేశంలో 30 కోట్ల మంది వ్యవసాయ కార్మికుల పొట్టకొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

దేశానికి అన్నం పెట్టే రైతులను, సంపద సృష్టించే కార్మికులను మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా ఆగస్టు 10న జరిగే జైల్ భరోలో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు: ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి వాసిపాక ముత్తిలింగం, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య, అధ్యక్షుడు కామనబోయిన ఈశ్వరయ్య, సీఐటీయూ మండల కో-కన్వీనర్ రేవల్లి యాదయ్య, జీపీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు అబ్బనబోయిన వెంకటయ్య, నాయకులు ఆకారం పాశయ్య, ఎల్లయ్య, వెంకటయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ కాలనీలో గురుపౌర్ణమి కి అన్ని ఏర్పాట్లు.. శ్రీధర్ పంతులు

కూకట్ పల్లి, జూలై 28 (వార్త వేదిక సూర్య) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధి దత్తాత్రేయ కాలనీలోని శ్రీషిరిడీ సాయిబాబా దేవస్థానంలో నేడు గురుపౌర్ణమి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ పంతులు శ్రీధర్ ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ పరాభవ నామ సంవత్సర దక్షిణాయన గ్రీష్మరుతు ఆషాడ మాస శుద్ధ పౌర్ణమి అనగా నేడు గురు పౌర్ణమి ఉII గం.05-15ని.లకు కాకడ హారతి, 06-00 గం.లకు శ్రీషిరిడి సాయిబాబా కు పంచామృత, రసపంచామృత, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేక కార్యక్రమం, ఉII గం. 08-30 ని.లకు మహా అలంకరణ ధూప దీప మహా నైవేద్యం, ఉII గం.09-00 లకు మహా మంగళ హారతి, అనంతరము భక్తులకు దర్శనం ఆశీర్వాదం, తీర్థప్రసాద కార్యక్రమం, మII గం.12-00 లకు మధ్యాహ్న హారతి అనంతరం 12-30 నిIIలకు అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి పనులు

### బిఆర్ఎస్ నాయకులు - జల సాయి యాదవ్

సికింద్రాబాద్, జూలై 28(వార్త వేదిక సూర్య)



ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి పనులు ముందుకి సాగుతున్నాయని ఎకెఆర్ టెంపుల్ అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు జల సాయి యాదవ్ అన్నారు. బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని ఎఆర్కె ప్రాంతంలో స్థానిక ప్రజల సౌకర్యార్థం వీధి దీపాల (స్ట్రీట్ లైట్స్) ఏర్పాటు చేపట్టారు. ఈ కార్యక్రమంలోనాయకులు అషు యాదవ్, మహేష్, అజయ్, రాకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు జల సాయి యాదవ్ మాట్లాడుతూ..ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాత్రి వేళల్లో స్థానికులకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు వీధి దీపాల ఏర్పాటు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. స్ట్రీట్ లైట్ల ఏర్పాటు పట్ల స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, సమస్యను గుర్తించి త్వరితగతిన పరిష్కరించిన జలా సాయి యాదవ్ తో పాటు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను ఇదే విధంగా కొనసాగిస్తామని నాయకులు హామీ ఇచ్చారు.

# విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

### జిల్లా అదనపు ఎస్పీ రమేష్

నల్లగొండ బ్యూరో, జులై 28 (వార్తా వేదిక సూర్య )

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ నల్లగొండ వారి ఆధ్వర్యంలో స్థానిక నల్లగొండ పట్టణం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వ నల్లగొండలో మంగళవారం నషా ముక్త యావ ఫర్ వికసిత భారత్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా యువజన అధికారి గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాలలోని నాలుగు ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అదనపు ఎస్పీ రమేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచించడం జరిగింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షుడు గోలి అమరేందర్ రెడ్డి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మారం వెంకటరమణారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే శ్రీనివాస్ రాజు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ల ప్రోగ్రామ్ ఆఫీసర్లు పి.పుష్పలత, డాక్టర్ ఏ.వసంత, చైతన్య, సుధా, ఆనంద్, వైస్ ప్రిన్సిపల్ కే మంజుల, డాక్టర్ సాలయ్య, డాక్టర్ మల్లేశ్వరి, డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ అమరావతి, ప్రొఫెసర్ జోత్స్న, సీనియర్ లైబ్రేరియన్ డాక్టర్ ఎస్ రాజారామ్ ఇతర లెక్చరర్లు ఆఫీసు సిబ్బంది నషా ముక్త యువ ఫర్ వికసిత భారత్ ప్రధానాంశంగా వివిధ పోటీలు నిర్వహించారు . మ్యూజిక్ పాటలు డాన్స్ స్లోగన్ మేకింగ్ పెయింటింగ్ షార్ట్ ఫిలిం, నాటకాలు అంశాలలో పోటీలు నిర్వహించారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే.శ్రీనివాసరాజు, జిల్లా యువజన అధికారి గౌతమ్ రెడ్డి, జిల్లా యువత, అక్బర్ అలీ, ఇతర అతిధులు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

## బుల్లెట్ ట్రైన్ కారిడార్ ను నకిరేకల్ మీదుగా కొనసాగించాలి

### సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

నల్లగొండ బ్యూరో, జులై 28 (వార్తా వేదిక సూర్య )

శంషాబాద్ ఫ్యూచర్ సిటీ, నాటసింగారం, చౌటుప్పల్, చిట్యాల,నార్కట్ పల్లి, నకిరేకల్, సూర్యాపేట,కోదాడ జగ్గయ్య పేట మీదుగా అమరావతి వరకు బుల్లెట్ ట్రైన్ ఎలైన్ మెంట్ చేసి మార్చడాన్ని నిరసిస్తూ సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ నకిరేకల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఏవిఎం కాలేజీ లో డివిజన్ కార్యదర్శి అంబటి చిరంజీవి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య వక్తలుగా తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి కే. ధర్మార్జున్, సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం. డేవిడ్ కుమార్ మాట్లాడుతూ.. చిట్యాల, నార్కట్ పల్లి, నకిరేకల్ పట్టణాలు జాతీయ రహదారి--65 పై ఉన్న ప్రధాన వాణిజ్య కేంద్రాలని , తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రయాణించే ప్రజలకు కీలక రవాణా కేంద్రంగా నిలిచిందని పేర్కొన్నారు. వరి, పత్తి, ఎర్ర మిరప, జొన్న వంటి పంటల ఉత్పత్తి, పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులు, విద్యా మరియు పారిశ్రామిక సంస్థలతో ఈ ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని అన్నారు. గతంలో ప్రతిపాదించిన బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్‌లో చిట్యాల,నార్కట్ పల్లి, నకిరేకల్ చేర్చినప్పటికీ, ప్రస్తుతం పరిశీలిస్తున్న మూడో అలైన్‌మెంట్‌లో ఈ ప్రాంతాలను తొలగించడం ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. నకిరేకల్ నుండి సూర్యాపేట మీదుగా రైల్వే మార్గం కోసం పోరాటాలు కొనసాగుతున్నాయని అన్నారు. నకిరేకల్ కి బుల్లెట్ ట్రైన్ రావాలని డిమాండ్స్ చేశారు. గత ఐదు దశాబ్దాలుగా రైల్వే సౌకర్యం కోసం చిరకాలంగా నకిరేకల్ ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. బుల్లెట్ ట్రైన్ సాధించేంతవరకు దశల వారిగా ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కందాల పాపి రెడ్డి,సిపిఎం పట్టణ కార్యదర్శి వెంకటేశ్వర్లు, టీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు నాగేశ్వరావు,నాయకులు యానాల లింగారెడ్డి, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి వీరాస్వామి, బి ఎం ఎస్ జిల్లా కన్వీనర్ కాశీరం, బీసీపీ జిల్లా కార్యదర్శి బొల్లికొండ లింగయ్య, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా కోశాధికారి గజ్జి రవి, పుట్ట సత్తయ్య, కొత్తపల్లి ప్రభాకర్ మహాజన సేన రాష్ట్ర అధ్యక్షులు, నకిరేకంటి నిరంజన్, మామిడోజు వెంకటేశ్వర్లు, కారింగుల యాదగిరి, ట్రాస్మా పట్టణ అధ్యక్షులు ఎర్ర షాంబులింగారెడ్డి, పిట్టల అనిల్, సుంచు బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియలో బీఎల్ఓలు చేస్తున్న పనులను తహసీల్దార్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, జులై 28 (వార్తా వేదిక సూర్య )





సర్ ప్రక్రియలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) చేస్తున్న పనులను తహసీల్దార్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్డీవోలు, తహసీల్దార్లతో "సర్" పై సమీక్షిస్తూ వీఐపీ ఓటర్లను ప్రత్యేకంగా గుర్తించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని,ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటిని సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అనంతరం డ్రాఫ్ట్ లిస్టును నియోజకవర్గాల వారీగా రూపొందిస్తామని తెలిపారు.

అనంతరం భూముల రీ-సర్వేపై సమీక్షిస్తూ ప్రభుత్వ భూముల రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని చెప్పారు. లైసెన్స్ కలిగిన సర్వేయర్లు ఈ నెల 25వ తేదీలోపు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్,సర్వే ల్యాండ్ రికార్డుల ఎ డి దేవరాజ్, ఆర్డీవోలు, తహసీల్దాలు హాజరయ్యారు.

## ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణే ప్రధాన లక్ష్యం

### బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్

సికింద్రాబాద్, జూలై 28(వార్త వేదిక సూర్య)



ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణే ప్రధాన లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ అన్నారు. మంగళవారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ తార్నాక టవర్స్, నాగార్జున నగర్ పలు ప్రాంతాల్లో బిఎల్ఓ అఖిలతో కలిసి పర్యటించి ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పిస్తు ఎన్యూమరేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ...ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకుని ఎన్నికల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను సకాలంలో నవీకరించుకోవాలని అధికారులు సూచించారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి విశేష స్పందన తెలియజేస్తూ ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అభినందిస్తున్నారు.

www.vaarthavedhikasurya.com వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 70
బుధవారం 29, జులై 2026



## రైతునేస్తం 100వ ఎపిసోడ్

కొల్లాపూర్ జులై 28( వార్తా వేదిక సూర్య ) :
చిన్నంబావిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతునేస్తం 100వ ఎపిసోడ్ కార్యక్రమం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని 2,601 రైతు వేదికల ద్వారా సుమారు 3 లక్షల మంది రైతులు వర్చువల్గా కార్యక్రమాన్ని వీక్షించారు.

## లైసెన్స్ దారు మృతి చెందితే ఆయుధాన్ని డిపాజిట్ చేయాలి

వనపర్తి జులై 28( వార్తా వేదిక సూర్య ) :



గన్ లైసెన్స్ హోల్డర్ మరణించిన వెంటనే కుటుంబ సభ్యులు లేదా వారసులు సంబంధిత పోలీస్ స్టేషన్, జిల్లా పోలీసు కార్యాలయానికి సమాచారం అందించి ఆయుధాన్ని డిపాజిట్ చేయాలని ఎస్పీ సునీత రెడ్డి సూచించారు. లైసెన్స్ రద్దు లేదా వారసత్వ బదిలీ ప్రక్రియను చట్టబద్ధంగా పూర్తి చేయాలని తెలిపారు. నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పదో తరగతిలో ఫెయిల్స్ లేకుండా ముందుకు సాగాలలి

వనపర్తి జులై 28( వార్తా వేదిక సూర్య ) :
వనపర్తి జిల్లాలో వచ్చే పదో తరగతి పరీక్షల్లో గణితం, ఇంగ్లిష్, ఫిజిక్స్ సబ్జెక్టుల్లో ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఇంగ్లిష్, ఫిజిక్స్ స్టడీ మెటీరియల్ను వారంలో సిద్ధం చేసి ఆగస్టు 12లోగా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని సూచించారు. నాణ్యమైన విద్య, మౌలిక వసతులపై దృష్టి పెట్టాలని తెలిపారు

## నిజాయితీకి నిదర్శనం.. ప్రయాణికుడికి సెల్ఫోన్ అందించిన ఆర్టీసీ సిబ్బంది...

మహబూబ్ నగర్ బ్యూరో, జులై 28(వార్త వేదిక సూర్య ):
రాయచూరు నుంచి హైదరాబాద్కు వెళ్తున్న ప్రయాణికుడు కిషోర్ మరికల్ స్టేజి వద్ద ఆర్టీసీ బస్సు ఎక్కాడు. ప్రయాణం అనంతరం తన సెల్ఫోన్ను బస్సులోనే మరిచిపోయిన విషయం గుర్తించి ఆర్టీసీ అధికారులను సంప్రదించాడు.

వెంటనే స్పందించిన జడ్చర్ల ఆర్టీసీ బస్టాండ్ కంట్రోలర్ శివరాజ్, ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బంది లింగంపేట నర్సింహులు బస్సులో సెల్ఫోన్ను గుర్తించి భద్రపరిచారు. అనంతరం ప్రయాణికుడు కిషోర్కు అతని సెల్ఫోన్ను అప్పగించారు.

తన విలువైన సెల్ఫోన్ను సురక్షితంగా తిరిగి అందించిన కంట్రోలర్ శివరాజ్, సెక్యూరిటీ సిబ్బంది లింగంపేట నర్సింహులకు ప్రయాణికుడు కిషోర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సిబ్బంది నిజాయితీ, సేవాభావాన్ని పలువురు అభినందించారు.

## మెట్టుగడ్డ తండాలో అభివృద్ధి పనుల పరిశీలన...

మహబూబ్ నగర్ బ్యూరో, జులై 28(వార్త వేదిక సూర్య ):



మంగళవారం ఎంపీడీఓ, జయరాం నాయక్,ఎంపీవో మరియు ఏపీవోలతో కలిసి గ్రామ పంచాయతీ మెట్టుగడ్డ తండాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అవెన్యూ ప్లాంటేషన్ కోసం చేపట్టిన పిట్టింగ్ పనులను సందర్శించి వాటి పురోగతిని పరిశీలించారు. అనంతరం ఉపరితల నీటితో నిండి ఉన్న పశువుల తొట్టిని పరిశీలించి, పశువులకు తాగునీటి అందుబాటు పరిస్థితిని తెలుసుకున్నారు. అలాగే గత సంవత్సరం వర్షపు నీటితో నిండిన ఫార్మ్ చెరువును సందర్శించి, నీటి నిల్వ పరిస్థితి మరియు దాని వినియోగంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికారులు అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

## రైతులకు వెంటనే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేయాలి: బీజేపీ నాయకుల డిమాండ్

మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 28 (వార్త వేదిక సూర్య ):



ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ( పి ఎం ఎఫ్ బి వై ) పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసి రైతులకు పంట బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ నవాబుపేట మండల భారతీయ జనతా పార్టీ నాయకులు తహసీల్దార్కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు, కరువు వంటి కారణాలతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని, అలాంటి పరిస్థితుల్లో రైతులకు భరోసాగా నిలిచే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు రేవు శ్రీనివాస్, మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గణేష్ చారి, సీనియర్ నాయకులు పశువుల యాదయ్య, రామకృష్ణ, కూచూర్ చెన్నయ్య, రవి, కేశవపల్లి గణేష్, నర్సింలు, బూత్ అధ్యక్షులు వంగూరు శ్రీను తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యమైన యూనిఫామ్‌లు అందించడమే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ జులై 28 ( వార్త వేదిక సూర్య ) :
నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రంలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూనిఫామ్ స్టిచ్చింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా క్లాత్ కటింగ్, దుస్తుల కుట్టు విధానం, నాణ్యత ప్రమాణాలు, పనుల పురోగతి, వస్త్రాల వినియోగం, కొలతల నమోదు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

యూనిఫామ్‌ల తయారీలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి దుస్తును విద్యార్థుల వ్యక్తిగత కొలతలకు అనుగుణంగా కుట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మహిళా ట్రైలర్స్ తో మాట్లాడి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. కుట్టు పనుల్లో వేగంతో పాటు నాణ్యతకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని, విద్యార్థులు ధరించినప్పుడు సౌకర్యవంతంగా ఉండేలా కటింగ్, కుట్టు, ఫినిషింగ్ పనులను అత్యంత జాగ్రత్తగా పూర్తి చేయాలని ఆదేశించారు.

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, కోడేరు మండలంలోని 33 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 2,138 మంది విద్యార్థులతో పాటు కేజీబీవీ, మోడల్ స్కూల్, మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయాల్లోని 1,152 మంది విద్యార్థులకు మొత్తం 15 మంది మహిళా సంఘాల టైలర్లు యూనిఫామ్‌లను కుట్టుతున్నారు.

ప్రభుత్వం మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఈ బాధ్యతలను అప్పగించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మహిళా సంఘాలపై ప్రభుత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టే విధంగా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

మండలంలోని మూడు గురుకుల విద్యాలయాల విద్యార్థులకు వచ్చే వారం రోజుల్లోనే రెండు జతల యూనిఫామ్‌లను పూర్తి చేసి



అందజేయాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి స్వాతంత్ర్య దినోత్సవం అయిన ఆగస్టు 15లోపు ఒక జత యూనిఫామ్ తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని, రెండో జత యూనిఫామ్‌ల పంపిణీని ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేసి ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్‌లు అందేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. కేజీబీవీ విద్యార్థులకు ఇప్పటికే రెండు జతల యూనిఫామ్‌లు పంపిణీ చేయడంతో మహిళా సంఘాల సభ్యులు, టైలర్లను కలెక్టర్ అభినందించారు. చివరిగా, యూనిఫామ్‌ల తయారీలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, కుట్టు పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అధికారులు మరియు మహిళా సంఘాలు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులో పనులను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట అదనపు డీఆర్డీఏ అధికారి రాజేశ్వరి, డీపీఎం కృష్ణ, ఏపీఎం సంతోష్, గౌస్, మండల స్థాయి అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, టైలర్లు ఉన్నారు.

## హైపర్‌సైట్'తో సైడ్ ఎఫెక్ట్స్ లేని వైద్యం




ఆంకాలజిస్ట్ డాక్టర్ స్రవంతి

నాగర్ కర్నూల్ రూరల్ జులై 28 ( వార్త వేదిక సూర్య ) :
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని విలేకరుల సమావేశంలో సికింద్రాబాద్ యశోద హాస్పిటల్. ఆంకాలజిస్ట్ డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ క్యాన్సర్ ముప్పు, కారణాలు, నూతన చికిత్సా విధానాలపై ఆమె పలు కీలక విషయాలను పంచుకున్నారు.

**'హైపర్‌సైట్'తో అద్భుత ప్రయోజనాలు**

క్యాన్సర్ కణాలను అంతం చేసే రేడియేషన్ థెరపీలో అడాప్టివ్ థెరపీ అనేది ఒక గొప్ప విప్లవమని డాక్టర్ స్రవంతి అభివర్ణించారు. అధునాతన 'హైపర్‌సైట్' మెషిన్ ద్వారా జరిగే ఈ చికిత్సలో అనేక సానుకూల అంశాలు ఉన్నాయని తెలిపారు. సైడ్ ఎఫెక్ట్స్‌కు చెక్ ఈ నూతన విధానం ద్వారా చికిత్స చేయడం వల్ల రోగుల్లో 40% వరకు సైడ్ ఎఫెక్ట్స్ తగ్గుతాయి. అనవసరమైన కణజాలంపై రేడియేషన్ పడకుండా ఇది కాపాడుతుంది. బ్రీతింగ్ కంట్రోల్ రోగి శ్వాసను నియంత్రిస్తూ కచ్చితత్వంతో చికిత్స చేయడం దీని ప్రత్యేకత. దీనివల్ల చుట్టుపక్కల ఉండే ఆరోగ్యకరమైన అవయవాలకు ఎలాంటి నష్టం వాటిల్లదు. గంటల తరబడి యంత్రాల మీద ఉండాల్సిన అవసరం లేకుండా, ఈ ఆధునిక యంత్రం ద్వారా చికిత్స చాలా త్వరగా, సౌకర్యవంతంగా పూర్తవుతుంది. 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ విధిగా ఏటా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని కుటుంబంలో క్యాన్సర్ చరిత్ర ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్.

నాగర్ కర్నూల్ జులై 28 ( వార్త వేదిక సూర్య ) :
నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కోడేరు మండలం పస్పుల గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ఓటరు జాబితా సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని డిజిటలైజేషన్ కేంద్రాలను సందర్శించి, బూత్ స్థాయి అధికారులు బీఎల్‌వోలు నిర్వహిస్తున్న డిజిటలైజేషన్ పనులను నిశితంగా పరిశీలించారు. ఓటర్ల వివరాల నమోదు, మ్యాపింగ్, పెండింగ్ దరఖాస్తులు, వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల నమోదుపై అధికారులను ప్రశ్నించి పురోగతిని తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి ఓటరు వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించి డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పులేకుండా రూపొందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.

గ్రామంలోని 71వ పోలింగ్ కేంద్రంలో మొత్తం 1,116 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 938 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజేషన్ చేసి 84 శాతం ప్రక్రియ పూర్తి చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అలాగే 72వ పోలింగ్ కేంద్రంలో మొత్తం 852 మంది ఓటర్లు ఉండగా, 727 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజేషన్ చేసి 85 శాతం ప్రక్రియ పూర్తయినట్లు తెలిపారు.

ఈ వివరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, మిగిలిన ఓటర్ల సమాచారాన్ని వేగంగా నమోదు చేసి నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రెండు పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇంకా ఎంత మంది ఓటర్ల మ్యాపింగ్ పెండింగ్‌లో ఉందని, దీర్ఘకాలంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి వివరాలు నమోదు



చేశారా, మరణించిన ఓటర్ల వివరాలను ఎన్నికల నిబంధనల ప్రకారం తొలగించేందుకు అవసరమైన ఆధారాలను సేకరించారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ పెండింగ్‌లో ఉన్న వివరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

వలస వెళ్లిన ఓటర్లను ఫోన్ ద్వారా సంప్రదించి వారి వివరాలను సేకరించాలని, అవసరమైతే కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం పొందాలని కలెక్టర్ సూచించారు. మరణించిన ఓటర్లకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను సేకరించి ఎన్నికల నిబంధనల ప్రకారం నమోదు చేయాలని, ఎటువంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా పూర్తి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఓటర్ల వివరాల నమోదు ప్రక్రియలో ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని, ప్రతి నమోదును మరోసారి పరిశీలించిన అనంతరం మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని బీఎల్‌వోలకు సూచించారు. డిజిటలైజేషన్ ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయరాదని, పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువైన ఆగస్టు 3వ తేదీలోగా 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి అయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో రోజువారీ పురోగతిని పర్యవేక్షిస్తూ లక్ష్య సాధన దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ జమీల్,ఆర్.ఐ సురేందర్ , పోలింగ్ బూత్ స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి

మహబూబ్ నగర్ బ్యూరో, జులై 28 (వార్త వేదిక సూర్య ):
తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో సోమవారం కల్వకుర్తి పట్టణంలో ఫీజుల బకాయి--బీజేపీ లడాయి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ధన్నోజు నరేష్ చారి నాయకత్వం వహించారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 40 లక్షల మంది విద్యార్థుల సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తిలోని గవర్నమెంట్ మోడ్రన్ డిగ్రీ కళాశాల, గవర్నమెంట్ జూనియర్ కళాశాల, కృష్ణవేణి జూనియర్ కళాశాల, సావిత్రిబాయి పూలే ఒకేషనల్ కళాశాల, న్యూ ఏరా కళాశాలతో పాటు పలు విద్యాసంస్థల్లో విద్యార్థుల నుంచి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో



కల్వకుర్తి మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణ, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దుర్గాప్రసాద్, మాజీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నరెడ్ల శేఖర్ రెడ్డి, మాజీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బచ్చలకూర శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్, మండల యువమోర్చా అధ్యక్షుడు నాప శివతో పాటు బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ సెమినార్ రెండు రోజులు జరపాలి ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్

మహబూబ్ నగర్ జులై 28 ( వార్త వేదిక సూర్య ) :
మహబూబ్ నగర్ జిల్లాలోని పాలమూరు యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ తెలంగాణ స్టూడెంట్ రెవల్యూషన్ జాక్ వ్యవస్థాపకులు పోలే నరేందర్ మాట్లాడుతూ పాలమూరు విశ్వవిద్యాలయంలో జాతీయ సెమినార్ నిర్వహించడం వలన పాలమూరు యూనివర్సిటీ గ్రేట్ పెరిగే అవకాశం ఉంది అదేవిధంగా జాతీయ సెమినార్లు ఇక్కడ నిర్వహించడం వలన పాలమూరు యూనివర్సిటీ దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు పొందే అవకాశం ఉంది అదేవిధంగా పాలమూరు విశ్వవిద్యాలయంలో మరియు అనుబంధ కాలేజ్ విద్యార్థులు కూడా ఆ యొక్క సమావేశానికి హాజరై ఆ యొక్క సమావేశంలో ఉన్న డెలిగేట్లు ఏ విధంగా మాట్లాడుతురో ఇన్నోవేటివ్ ఐడియాస్ ఏమి చర్చిస్తున్నారు విద్యార్థు లకు తెలుసుకునే అవకాశం ఉంది కనుక పాలమూరు విశ్వవిద్యాలయంలో ఈ యొక్క సెమినార్ జరగాలని పాలమూరు విశ్వవిద్యాలయ వేదికగా ధర్నాలో పాల్గొని మాట్లాడడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో టిఆర్ఎస్వి వైస్ ప్రెసిడెంట్ సుధీర్ రెడ్డి , ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సంధ్య, కార్తీక్, పాలమూరు యూనివర్సిటీ జాక్ కన్వీనర్ సాయి అభినయ ,ఎస్ఎఫ్ఐ పియు అధ్యక్షులు రాజేష్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు పిడిఎస్యు మారుతి టిఆర్ఎస్వి పాలమూరు యూనివర్సిటీ అధ్యక్షులు భరత్ ఎమ్మెస్ ఎఫ్ పాలమూరు యూనివర్సిటీ అధ్యక్షులు శేఖర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్

## నకిలీ ఎరువులు అమ్ముతున్న వ్యక్తులపై 2018 చట్టం ప్రకారం పీడీ యాక్ట్ నమోదు చేయాలని బిఎస్పీ పార్టీ డిమాండ్.

నాగర్ కర్నూల్ జులై 28 ( వార్త వేదిక సూర్య ) :
నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలోనీ బాబాసాహెబ్ డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పానుగంటి రాంచందర్, బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2018వ సంవత్సరములో నకిలీ ఎరువులు అమ్మిన వ్యక్తులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని చట్టం తెచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈసీ మెంబెర్ రాములు, అసెంబ్లీ అధ్యక్షులు పరుశరామ్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, నాయకులు శ్రీ హర్ష ముదిరాజ్, జన్ను ఆంజనేయులు, రాములు బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మద్దెలబండ సాయిబాబా, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అప్రమత్తతతో వ్యక్తి ప్రాణాలు కాపాడిన రాజాపూర్ పోలీసులు...

### సాంకేతిక పరిజ్ఞానంతో లొకేషన్ ట్రేస్ చేసి ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకున్న పోలీసులు... రాజాపూర్ పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ...

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 28 (వార్త వేదిక సూర్య ):



రాజాపూర్ పోలీసుల సమయస్ఫూర్తి, అప్రమత్తతతో ఓ వ్యక్తి ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. కుటుంబ కలహాల కారణంగా ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో గుర్తించి సురక్షితంగా రక్షించారు.

సోమవారం అర్ధరాత్రి రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన టంకరి రాజేష్ ఇంటి నుంచి వెళ్లిపోయి తన భార్యకు ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తెలిపాడు. భయాందోళనకు గురైన ఆమె తన ఇద్దరు చిన్నారులతో వెతుకుతుండగా, పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పీసీ సత్యనారాయణ గౌడ్ ఆమెను గమనించి వివరాలు తెలుసుకున్నారు. ఒవెంటనే రాజాపూర్ ఎస్ఐ రాజశేఖర్‌కు సమాచారం అందించగా, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రాజేష్ మొబైల్ లొకేషన్‌ను గుర్తించారు. అనంతరం పీసీ సత్యనారాయణ గౌడ్, హోంగార్డ్ ఖాజా ఖలీముద్దీన్, డ్రైవర్ నరేందర్ సంఘటనా స్థలానికి చేరుకుని రైల్వే పట్టాలపై ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న రాజేష్‌ను సురక్షితంగా రక్షించారు. అనంతరం కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. విధి నిర్వహణలో సమయస్ఫూర్తితో స్పందించి ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడిన రాజాపూర్ పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ డి. జానకి, అభినందించారు. కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు లేదా వ్యక్తిగత ఒత్తిళ్లు జీవితానికి ముగింపు కాదని, ఏ సమస్యకైనా పరిష్కారం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు.

## మిడ్జిల్‌లో అంబేద్కర్ కళాభవనానికి రూ.1.90 కోట్ల మంజూరు

### సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి పాలాభిషేకం....

మహబూబ్ నగర్ బ్యూరో, జులై 28(వార్త వేదిక సూర్య ):
మిడ్జిల్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ కళాభవనం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.90 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి అంబేద్కర్ విజ్ఞాన సేవా సమితి సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మిడ్జిల్ మండల ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన అంబేద్కర్ కళాభవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ఈ కళాభవనం విద్యా, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు కేంద్రంగా నిలిచి అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని కోరారు. అలాగే మిడ్జిల్ మండలానికి ఇది ఆదర్శ విజ్ఞాన కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు.

అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమాజ అభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలను కళాభవనం ద్వారా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే సహకారంతో మండల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎద్ల శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.డి. గౌస్, అంబేద్కర్ విజ్ఞాన సేవా సమితి అధ్యక్షుడు శారద వెంకటయ్య, బాలయ్య, దేవయ్య, సంఘ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్‌లో మైనర్ డ్రైవింగ్‌పై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్...

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 28 (వార్త వేదిక సూర్య):
జిల్లా ఎస్పీ డి. జానకి, ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ పట్టణంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ మోటార్‌సైకిళ్లు నడుపుతున్న 9 మంది మైనర్లను గుర్తించి, వారి వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించారు.

## పాలమూరు యూనివర్సిటీలో "విజన్ ఇండియా--2047 జాతీయ సదస్సు నిర్వహించాలని డిమాండ్...

మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 28 (వార్త వేదిక సూర్య ):
జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా రెడ్‌క్రాస్ హాల్లో పాలమూరు పునర్నిర్మాణం ఫోరం (నిర్వాహకులు) ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజన్ ఇండియా--2047" జాతీయ సదస్సును పాలమూరు యూనివర్సిటీలోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో యువత, ఉన్నత విద్యాసంస్థలు, పరిశోధన సంస్థలు కీలక పాత్ర పోషించాలని ఆయన పేర్కొన్నారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**సిపిఎం**



**వలిగొండ: జులై 28 (వార్తా వేదిక సూర్య)** వలిగొండ మండల పరిధిలోని నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మరియు పల్లె దవఖానాలలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని సిపిఎం వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ పల్లవి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు మాట్లాడుతూ వలిగొండ మండల వ్యాప్తంగా నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వలిగొండ,వేములకొండ,వర్కట్ పల్లి ,వేలువర్తి లతోపాటు రెడ్లరేపాక, పులిగిల్ల,అరూర్, గ్రామాల్లో పల్లె దవాఖానాలు ఉన్నాయని వీటిలో అనేక సమస్యలతో వైద్యం కోసం వెళ్తున్న ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వీటిల్లో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. వలిగొండ మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 30 పడకల ఆసుపత్రిగా 24 గంటల వైద్య సేవలను అందించాలన్నారు, వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ ప్రహరి గోడ పూర్తిగా ధ్వంసమై కొన్నిచోట్ల కూలిపోయిందని దీంతో ఆసుపత్రి సిబ్బందితోపాటు ఆసుపత్రికి వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నూతన ప్రహరీ గోడను నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు, వెల్వర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి డిప్యూటేషన్ పై డాక్టర్ను నియమిస్తూ వారికి కనీసం గెజిటెడ్ హోదా కూడా లేకుండా 12 సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేస్తున్నారని వెంటనే రెగ్యులర్ డాక్టర్ను నియమించి వెల్వర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గెజిటెడ్ హోదాను కల్పించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా వర్కట్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిత్యం వందల మందికి వైద్య సౌకర్యాలను అందిస్తుందని కానీ అక్కడ ఒక్క మెడికల్ ఆఫీసర్ మాత్రమే ఉండటం జరుగుతుందని రెండవ మెడికల్ ఆఫీసర్ ను వెంటనే నియమించాలన్నారు, పులిగిల్ల,రెడ్లరేపాక గ్రామాల్లో ఉన్న పల్లె దవఖానాలకు కనీస సౌకర్యాలు లేవని నూతన భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పల్లె దవఖానాలలో అనేక ఖాళీ పోస్టులు ఉన్నాయని వెంటనే వాటన్నిటినీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు మొగిలిపాక గోపాల్,గాజుల ఆంజనేయులు, వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు కొండూరు సత్తయ్య, ఉంద్రాటి పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.




## ఆగస్టు 9 న జరిగే అమరుల యాదిలో బస్సు యాత్ర ప్రదర్శన సభను జయప్రదం చేయండి

**- భావడ్ల పెల్లి బాలరాజు, ఎర్ర రవీందర్, కల్లు గీత కార్మిక సంఘం**



**రామన్నపేట జూలై 28 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తి రక్షణ కోసం. హక్కుల కోసం పనిచేసి అమరులైన కల్లుగీత కార్మిక సంఘం నాయకులను స్మరిస్తూ వారి గ్రామాలలో సభలను నిర్వహిస్తూ వారి ఆశయాలను మరొక్కసారి మననం చేస్తూ ఇప్పుడు వృత్తి రక్షణ కోసం హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని ఆగస్టు 2 మానుకోట జిల్లా కేంద్రంలో ప్రారంభమై ఆగస్టు 18న హైదరాబాదులో పాపన్న జయంతిన ముగుస్తున్న ఇట్టి యాత్ర ఆగస్టు 9న రామన్నపేటపట్టణ కేంద్రం కు విచ్చేస్తున్న సందర్భంలో పెద్ద ఎత్తున ప్రదర్శన సుభాసు చౌరస్తా వద్ద సభ కార్యక్రమాన్ని, సభను,9వ తారీకు భువనగిరి జిల్లా కేంద్రంలో జరుగు ర్యాలీని సభను కల్లుగీత కార్మిక సోదరులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా జనం పెల్లి, ఇస్కిల్లా, ఉత్త టూరు గ్రామాలగీత కార్మికులను కలిసి కోరారు. ఈ సమావేశంలో అమరులు యాది లో బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.కల్లుగీత కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం గతంలో సంఘం నాయకత్వన జరిగిన పోరాటాల వల్ల అనేక హక్కులను సాధించుకున్న చరిత్ర కల్లు గీత కార్మికులదని ఇప్పుడు కూడా తమ సమస్యల పరిష్కారం కోసం కల్లుగీత కార్మికులందరూ పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉన్నదని ప్రభుత్వాలను ఉద్యమాల ద్వారా ఒత్తిడి తెస్తానే తమ సమస్యల పరిష్కారం అవుతాయని అందుకు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్రవ్యాప్తంగా కల్లుగీత కార్మికులలో చైతన్యం తీసుకురావడానికి ఈ బస్సు యాత్ర ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడుకునూరు మల్లేశం, మండల కోశాధికారి మునుకుంట్ల లెనిన్, మండల కమిటీ సభ్యులు బైరు రమేష్, బైరు శంకరయ్య,పబ్బుశేఖర్, గంగాధర్,పబ్బు వెంకన్న,గడ్డమీది సత్తయ్య, చెరుకు శ్రీనివాస్, మునుకుంట్ల స్వామి, గడ్డమీది రమేష్, ఉయ్యాల సైదులు, పొతాగోని స్వామి,పబ్బు వెంకన్న,కప్పల రాజయ్య, కప్పల నవీన్, పబ్బు శంకరయ్య,కాటమయ్య, శ్రీను, కృష్ణ,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## విత్తనమేళా రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**మోత్కూరు, జూలై 28 ( వార్త వేదిక సూర్య):** ఖరీఫ్ సీజన్ లో రైతులకు నాణ్యమైన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విత్తనమేళా కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు.మంగళవారం మండలంలోని అనాజిపురం రైతువేదిక"లో 100వ,ఎపిసోడ్ రైతు నేస్తం, ఎల్ నినో వర్ష బావ ప్రభావాలుబిబి ప్రత్యామాయ పంటలు, విత్తనమేళా" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్ ని నో ప్రభావం తో ఏర్పడే వర్ష భావం పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రణాళికతో పంట సాగు చేపట్టాలని సూచించారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి గుర్రం సురేష్, తహశీల్దార్ పి.జ్యోతి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షపాతం లోటు, వాతావరణం పరిస్థితుల మార్పుల నేపథ్యంలో రైతులు కేవలం ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్దీకరణ ను చేసుకోవాలన్నారు.తక్కువ నీటి లభ్యత ఉన్న పరిస్థితులలో కంది ,పెసర , మినుములు ధాన్యాలు కూరగాయలు పూల పంటలు ఆయిల్ ఫామ్ వంటి ప్రత్యా మాయ పంటలను సాగు చేయడం ద్వారా వర్ష పరిస్థితులు ప్రభావాన్ని తగ్గించుకోవడంతో పాటు రైతుల ఆదాయాన్ని స్థిరీకరించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీసు వెంకటయ్య, పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి వడ్డేమాన్ కీర్తి,ఏఈఓ లు జి కళ్యాణి,ఆర్.సింహ ప్రసాద్, జి.సోమప్ప,ఆయిల్ ఫామ్, ఫీల్డ్ ఆఫీసర్ మమత తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకం.. ప్రతి ఒక్కరి బాధ్యత

**- దేవలమ్మ నాగారం గ్రామంలో వన మహోత్సవం**

**- సర్పంచ్ గౌరి శ్రీనివాస్ గౌడ్**



**చౌటుప్పల్,జూలై 28, వార్త వేదిక సూర్య :** మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని సర్పంచ్ గౌరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో మంగళవారం వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఇంటి కి రెండు మొక్కల చొప్పున నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత సైతం తీసు కో వాలన్నారు. మొక్కల పెంపకంతో అటవీ శాతం పెరిగి పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందన్నారు. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సుర్కంటి అనూప్ రెడ్డి, వార్డు సభ్యులు ఊదరి రమేష్, బొమ్మ అమరావతి, పంచాయితీ కార్యదర్శి సుధాకర్ శర్మ పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చెయ్యాలి

**- బద్దం వాసుదేవ్ రెడ్డి**



**భువనగిరి టౌన్ జూలై 28, వార్త వేదిక సూర్య :** భువనగిరి ా= హోటల్ లో య-ువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఎగ్జిక్యూటివ్ సమావేశం మరియు కార్యకర్తలు సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ రాష్ట్ర నాయకులు సురేష్, పుట్ట గిరీష్ ,అసెంబ్లీ ఉప అధ్యక్షులు చెగురి బాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా భువనగిరి అసంబ్లీ అధ్యక్షులు బద్దం వాసు దేవ్ రెడ్డి మాట్లాడుతూ ఆగష్టు 9 న నిర్వహించే యూత్ కాంగ్రెస్ ఫార్మషన్ డే ను ప్రతి మండలం లొ ఘనంగా చెయ్యాలి అని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమానికి బట్టు సందీప్, వూడిచెళ్ళ బాలు, అసంబ్లీ ప్రధాన కార్యదర్శులు ఉడుత కార్తీక్, కొంతం నవీన్ , బుగ్గ ఉదయ్,గణేష్ రెడ్డి,గణేష్ యాదవ్, బీబీనగర్ మండల అధ్యక్షులు కొలను నిఖిల్ రెడ్డి, వొలిగుండ మండల అధ్యక్షులు మైసోల్ల ప్రవీణ్, పోచంపల్లి అధ్యక్షులు గారా సందీప్, మరియు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గున్నారు

## ఉపసర్పంచ్‌ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

**- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన డా. సుర్కంటి శ్రీధర్ రెడ్డి.**

**జిల్లా అధ్యక్షులు ఉపసర్పంచ్‌ల ఫోరం**



**యాదాద్రి భువనగిరి,జూలై 28, వార్త వేదిక సూర్య :** యాదాద్రి భువనగిరి, జూలై 28: తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్‌ల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు డా. సుర్కంటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా ఉపసర్పంచ్‌ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో, డా. సుర్కంటి శ్రీధర్ రెడ్డి ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్‌ను సంప్రదించారు. వినతిపత్రాన్ని జిల్లా రెవెన్యూ అధికారి (ఇ=ా) శ్రీమతి జయ గారికి అందజేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపసర్పంచ్‌లు కలిసి జిల్లా రెవెన్యూ అధికారి జయ గారికి వినతిపత్రాన్ని సమర్పించారు.వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా రెవెన్యూ అధికారి సానుకూలంగా స్పందిస్తూ, ఉపసర్పంచ్‌ల సమస్యలు మరియు డిమాండ్లను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అలాగే జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో జరిగిన సంభాషణలో, ఉపసర్పంచ్‌ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 17 మండలాల జిల్లా కమిటీ సభ్యులు, మండల ఫోరం అధ్యక్షులు, వివిధ గ్రామాల ఉపసర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ జిల్లా అధ్యక్షులు డా. సుర్కంటి శ్రీధర్ రెడ్డి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## చేనేత సహకార పాలకవర్గానికి ఆత్మీయ సన్మానం



**మోత్కూరు, జూలై 28 ( వార్త వేదిక సూర్య):** ఇటీవల స్థానిక సహకార సంఘం ఎన్నికలల్లో ఉపాధ్యక్షులుగా మంచే పద్మ, కార్యదర్శిగా మహేశ్వరం మధుసూదన్, డైరెక్టర్లుగా ఎలగందుల సుజాత,పెండెం రాజారామ్,జోగు మత్స్యగిరి, జల్ది రవి లు గెలుపొందిన విజేతలకు బి.ఆర్.ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చేనేత కార్మిక సంఘం కార్యాలయం వద్ద మంగళవారం శాలువాలతో ఆత్మీయ సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. మండల ,పట్టణ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, జంగ శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కొణతం యాకుబ్ రెడ్డి,చిప్పలపల్లి మహేంద్ర నాథ్, నాయకులు గజ్జి మల్లేశం, మర్రి అనిల్ కుమార్,బయ్యని పిచ్చయ్య, శైలజ,చేతరాశి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు ఎక్కడ..? ఆటో డ్రైవర్లకు రూ.12,000 ఎప్పుడు..?

**- ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి..**

**- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్**



**భువనగిరి టౌన్ జూలై 28, వార్త వేదిక సూర్య :** భువనగిరి టౌన్ యాదాద్రి భువనగిరి జిల్లా రమణ శాఖ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12,000 ఇస్తామని చెప్పిన హామీని వెంటనే అమలు చేసి వారి సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు.ఏఐటీయూసీ అనుబంధ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా రవాణా శాఖ (డీటీఓ) కార్యాలయం ముందు ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం భారీ ధర్నా నిర్వహించిన అనంతరం జిల్లా రవాణా అధికారి నరేష్ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో లక్షలాది మంది ఆటో డ్రైవర్లు కుటుంబాల పోషణ కోసం తీవ్ర కష్టాలు పడుతున్నారని, పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, విడిభాగాల ధరల పెరుగుదల, బ్యాంకు రుణాల భారం, రోజురోజుకూ తగ్గుతున్న ఆదాయంతో ఆటో కార్మికుల జీవనం సంక్షోభంలోకి నెట్టివేయబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు నెలకు ₹12,000 ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న నేటి వరకు ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేసి ఆటో కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్ నాయకులు అల్లంపల్లి కృష్ణ, గాయపాక వెంకటేష్, కొత్త కృష్ణ, దంతూరి జ్ఞానేశ్వర్, లింగాల నరసింహ, ప్రభాకర్, జాహేద్, చాంద్, పద్మయ్య, సురేష్, కృష్ణంరాజు, అంజయ్య, రాములు, రామాంజనేయులు, రజ్జాబ్ అలీ, వెంకటేష్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలి

**- బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కళ్లెం కృష్ణ**

**- బీసీ హక్కుల సాధన సమితి మండల మహాసభ**



**మోటకొండూరు, జూలై 28(వార్త వేధిక సూర్య):** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి, వెంటనే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కళ్లెం కృష్ణ డిమాండ్ చేశారు. మోటకొండూరులో మంగళవారం బీసీ హక్కుల సాధన సమితి మండల 2వ మహాసభ పాలేటి బాలరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళ్లెం కృష్ణ మాట్లాడుతూ.. దేశ జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం దారుణమన్నారు. రాజ్యాంగ సవరణ ద్వారా అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ప్రభుత్వాలు, బీసీల పట్ల మాత్రం వివక్ష చూపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చట్టసభల్లో రిజర్వేషన్లు, బడ్జెట్‌లో నిధుల కేటాయింపు, 50 శాతం రిజర్వేషన్ల సీలింగ్ ఎత్తివేత కోసం బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

**నూతన కమిటీ ఎన్నిక ...**

ఈ మహాసభలో బీసీ హక్కుల సాధన సమితి మోటకొండూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులు ఆలేటి బాలరాజు ,వర్కింగ్ ప్రెసిడెంట్ జంపాల శ్రీనివాస్ ,గౌరవాధ్యక్షులు గాదగాని మాణిక్యం ,ఉపాధ్యక్షులు కొత్తపేట చంద్రయ్య, గిరబోయిన సుదర్శన్ ,ప్రధాన కార్యదర్శి పసుల నరసింహ,సహాయ కార్యదర్శులు పల్లె శ్రీనివాస్, సిద్దుల కుమారస్వామి ,కోశాధికారి జివిలీకపల్లి గణేష్ ,ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు పెరబోయిన బంగారు యాదవ్, నాయకులు బొడిగ సుదర్శన్, గణేష్, పాండు, వస్పర్ బీరయ్య, రేగు యాదయ్య, సుదగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**మోత్కూరు, జూలై 28 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని సదర్శాపురం గ్రామానికి చెందిన తీగల కొమురయ్య మంగళవారం అకాల మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన కొమురయ్య కుటుంబానికి వర్రె రాఘవులు ఫౌండేషన్ చైర్మెన్ వర్రే హరి ప్రసాద్ ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి,నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దొండ శ్రీశైలం, స్థానికులు వర్రె శ్రీనివాస్, దొండ సోమయ్య, పల్లెర్ల భాస్కర్, పర్రెపాటి బిక్షమయ్య,అశోక్, పరమేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు..

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన




**మోత్కూరు, జూలై 28 ( వార్త వేదిక సూర్య):** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మోత్కూరు సి.ఐ. సి వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం మండలంలోని ముశిపట్లలో సైబర్ నేరాలు, మోసాల ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ కోడ్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ తెలియజేయవద్దని సూచించారు.ఏదైనా సైబర్ మోసం జరిగినట్లయితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని, అలా వీలుకాని పక్షంలో సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రజలకు అధిక వడ్డీకి రుణాలు ఇచ్చే అనధికారిక చిట్‌ఫండ్ నిర్వాహకులు, ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు, లైసెన్స్ లేని రుణదాతల వద్ద అప్పులు తీసుకోవద్దన్నారు. గుర్తుతెలియని వ్యక్తుల వద్ద రుణాలు తీసుకోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులతో పాటు వేధింపులకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 70 || బుధవారం జులై 29, 2026 ||




# ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు

**సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి జులై 28:** సంగారెడ్డి పట్టణంలో నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల ఊరేగింపు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. సంగారెడ్డి ఐబీ నుంచి ప్రారంభమైన ఈ బోనాల ఊరేగింపు అస్తబల్ వరకు సంప్రదాయబద్ధంగా కొనసాగింది. డప్పు చప్పుళ్లు, భక్తిగీతాలు, పోతరాజుల విన్యాసాలు, మహిళల బోనాలతో ఊరేగింపు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ , మాజీ సీడీసీ చైర్మన్ కు కాసాల బుచ్చిరెడ్డి , విజేందర్ రెడ్డి పాల్గొని శ్రీ ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం బోనాల ఊరేగింపులో పాల్గొని భక్తులను పలకరించారు. వారితో కలిసి చిందులు వేస్తూ సందడి చేశారు... ఈ సందర్భం గా నిర్వాహకులు చింత సాయినాథ్ , కాసాల బుచ్చిరెడ్డి , విజేందర్ రెడ్డి లను శాలువాలతో ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలందరికీ అమ్మవారి కటాక్షం లభించాలని, ప్రతి ఇంటా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాసిని శ్రీకాంత్, రవి, సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు లకుడారం మాణిక్ ప్రభు పట్టణ కమిటీ గౌరవ అధ్యక్షులు దత్తాత్రి, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, కార్యనిర్వాహక అధ్యక్షులు సాయినాథ్, యూత్ కమిటీ గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, అధ్యక్షులు చరణ్, ప్రధాన కార్యదర్శి రాము, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, మురళి, స్వాగత్ ప్రభు, పెంటయ్య, హనుమంతు, సాయి కిరణ్, అక్షయ్, అఖిల్, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు యాదయ్య, ప్రధాన కార్యదర్శి సుకుమార్, సత్యనారాయణ, మహిళ కమిటీ సభ్యులు సుధామణి, పద్మావతి, పట్టణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళలు, యువకులు, పాల్గొన్నారు.





# వైద్య సేవలకు డా. చినుకని శివ ప్రసాద్‌కు ధన్వంతరి పురస్కారం



**చౌటుప్పల్, జూలై 28, వార్త వేదిక సూర్య :** సమాజానికి అందిస్తున్న విశిష్ట వైద్య సేవలకు గుర్తింపుగా డా. చినుకని శివ ప్రసాద్‌కు బీజేపీ మెడికల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ధన్వంతరి ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యేలు పాల్వాయి హరీష్, పైడి రాకేష్ రెడ్డి, మురళీధర్ రావు, బూర నర్సయ్యతో పాటు పలువురు ప్రముఖ వైద్యులు, బీజేపీ నాయకులు, వైద్య రంగ ప్రతినిధులు పాల్గొని డా. శివ ప్రసాద్‌ను అభినందించారు. అవార్డు స్వీకరించిన డా. చినుకని శివ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ ప్రజారోగ్య పరిరక్షణకు అంకితభావంతో సేవలందిస్తానని పేర్కొన్నారు.

# రహీంఖాన్ పేట చేనేత సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన భావన ఋషికి సన్మానం

**ఆత్మకూరు (ఎం), జూలై 28, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని రహీంఖాన్ పేట చేనేత సహకార సంఘం అధ్యక్షులుగా గెలుపొందిన శ్రీరాముల భావన ఋషిని పల్లెర్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పల్లెర్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం మాట్లాడుతూ, ప్రభుత్వ సహకారంతో చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పించే విధంగా సమిష్టిగా కృషి చేద్దామని కోరినట్లు తెలిపారు. చేనేత సహకార సంఘాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం కార్యదర్శి గుర్రం శ్రీనివాస్, కోశాధికారి సాయిని పురుషోత్తం, చేనేత సంఘం డైరెక్టర్లు గుర్రం మల్లేష్, వట్నాల వెంకటేష్, రాపోలు శ్వేత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఏలినో వస్తున్న సందర్భంగా యాదాద్రి జిల్లాని సందర్శించాలని చిన్నారెడ్డి కలిసిన ప్రమోద్ కుమార్



**భువనగిరి టౌన్ జూలై 28, వార్త వేదిక సూర్య :** తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, సీఎం ప్రజావాణి ఇంచార్జ్, ఏలినో నిప్పులు. కమిటీ చైర్మన్, డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్. ఈ సందర్భంగా చిన్నారెడ్డి తో ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే యాదాద్రి భువనగిరి జిల్లాలో తక్కువ వర్షం నమోదయింది రేపు రాబోయే కాలనాన్ని అర్చన వేసుకొని పాడిపంటలకు, సాగునీటికి, తాగునీటికి ఇలాంటి ఇబ్బంది రాకుండా మా జిల్లాని సందర్శించి సదస్సు నిర్వహించాలి పాడి రైతులను ఆదుకొని మనోదయరాన్ని కల్పించాలని రైతన్నలకు ప్రభుత్వం అండగా ఉండాలని వర్ష భావం లేని ప్రాంతంగా మా ప్రాంతం ఉంది కాబట్టి ముందుగా మా ప్రాంతాన్ని ఆదుకోవాలని ప్రమోద్ కుమార్ విజ్ఞప్తి చేయడం జరిగింది.

ఈ కార్యక్రమం లో బాలేశ్వర్ , కొండమడుగు మాజీ సర్పంచ్ వేణు గౌడ్. రాచమల్ల రమేష్, నాయకులు పాల్గొన్నారు.

# క్రషర్ మిల్లు ఏర్పాటును నిలిపివేయాలి

**- ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి**




**వలిగొండ: జులై 28 (వార్తా వేదిక సూర్య)** పహిల్వాన్ పూర్ గ్రామం లో ప్రతిపాదిత క్రషర్ మిల్లు ఏర్పాటును వెంటనే నిలిపివేయాలని ఏ జె ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూక్రషర్ మిల్లు ఏర్పాటుతో పర్యావరణ కాలుష్యం పెరిగి, వ్యవసాయ భూములు, పంటలు, భూగర్భ జలాలు దెబ్బతింటాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు వెంటనే జోక్యం చేసుకుని క్రషర్ మిల్లు అనుమతులను ఇవ్వకూడదని , రైతుల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కి, ఎమ్మార్వో కి వలిగొండ మైనింగ్ డిపార్ట్మెంట్ అధికారికి , వినతిపత్రాన్ని పహిల్వాన్ పూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి కి గ్రామ రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ

**- ముఖ్యఅతిథిగా ఎంపీడీవో హాజరు**



**భువనగిరి రూరల్ , జులై 28, వార్త వేదిక సూర్య :** భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఊట కుంట,పంట పొలాల వద్ద పంట కుంటలు (ఫారమ్ పండ్) గ్రామంలోని ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని వీటివల్ల వృధా నీరు, మురికి నీరు, మన వాడకం నీరు భూమిలోకి పోవడం వల్ల భూగర్భ జలాలు పెరగడంతో పాటు బోర్లలో నీటి శాతం పెరిగి నీటి కొరత తగ్గుతుందని భావితరాలకు మనము నీటి కొరతను తగ్గించిన వాళ్ళము అవుతామని, బ్యాంకులో డబ్బులు పొదుపు చేసినట్టుగా ఇంకుడు గుంతలు వాడడం వల్ల భూమిలో భూగర్భ జలాలని మనము పొదుపు చేసిన వాళ్ళం అవుతాం అని ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టిన వారికి కూడా కేంద్ర ప్రభుత్వం 6500 పెట్టుబడి సహాయం అందజేస్తుంది అని, రైతులు గ్రామ ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోగలరని సూచించడం జరిగింది. గ్రామ సభ కార్యక్రమంలో సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఇప్పటికే గ్రామ పంచాయతీ తరపున ఒక ఫారంపండ్ నిర్మించామని గ్రామంలో కూడా ఇంకుడు గుంతలు లేని వాళ్ళని గుర్తిస్తూ అందులో భాగంగా ఈరోజు 20 ఇంకుడు గుంతలకు ముగ్గుపోసి పనులు ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా గతంలో నిర్మించిన ఇంకుడు గుంతలను పరిశీలించడం జరిగిందని రైతులు కూడా (ఫారం పండ్) పంట గుంటలను నిర్మించుకోవాలని సూచించడం జరిగింది ఈ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడం వల్ల భూగర్భ జలాలు పెరగడంతో పాటు మన వాడలు మన ఇల్లు మన పరిసరాలు శుభ్రంగా ఉంటాయని ఏ విధమైన రోగాల బారిన పడకుండా గ్రామ ప్రజలు సురక్షితంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం. కార్యక్రమాన్ని చేపట్టామని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ బాలస్వామి, సామాజిక వేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి నరసి నర్సింగ్ రావు, ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహమ్మద్ గలీబి యాకుబ్, బొమ్మారపు రామకృష్ణ, బొమ్మారపు లక్ష్మి బాలరాజు, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, షేక్ అహ్మద్, ఎఫ్ఏ రామస్వామి, కారోబార్ సుగుణాకర్, అంగన్వాడి, ఆశా కార్యకర్త, సంఘ బంధం అధ్యక్షురాలు, రేషన్ డీలర్, వి ఒ , గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన చైర్మన్‌గా తుమ్మల శ్రీనివాస్

**వలిగొండ: జులై 28(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెంకటాపురం శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నూతన చైర్మన్ గా తుమ్మల శ్రీనివాస్ మరియు ఆలయ ధర్మకర్తలుగా బుధవారం పదవి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామ సర్పంచులు మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, కీ.శే. తుమ్మల నరసయ్య సేవా సమితి సభ్యులు ,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నేతలు పదవి ప్రమాణ స్వీకారోత్సవ మహోత్సవానికి హాజరుకానున్నారు.




# పలు కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ఆత్మకూరు (ఎం), జూలై 28, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాఆత్మకూరు (ఎం) మండలం ఇటీవల మోదుగుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధగాని కుమార్ భార్య మహేశ్వరి మరణించగా, మోదుగుంట గ్రామంలోని వారి నివాసానికి వెళ్లిన తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసానిచ్చిన ఆయన, మహేశ్వరి పిల్లల చదువు విషయంలో పూర్తిగా సహకరిస్తానని మాటిస్తూ తక్షణ ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం ఆత్మకూరు, మోరిపిరాల గ్రామాలలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబాలను కూడా కలిసి వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే ఇటీవల ప్రమాదంలో గాయపడ్డ ఫోటోగ్రాఫర్ సాంబ నివాసానికి స్వయంగా వెళ్లి పరామర్శించి, ఆయనకు పూర్తిస్థాయిలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందటి అనంతరెడ్డి, పి ఎ సి ఎస్ చైర్మన్, డైరెక్టర్లు, సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు మరియు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు 'నో' చెప్పండి.. జీవితానికి 'యెస్' చెప్పండి

**- రామన్నపేటలో పోలీసుల విస్తృత అవగాహన - డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీలు.**

**- ఎస్ ఐ గోపాతి సతీష్**



**రామన్నపేట, జూలై 28 (వార్తా వేదిక సూర్య) :** మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని రామన్నపేట ఎస్ఐ గోపాతి సతీష్ పిలుపునిచ్చారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ( టి జి ఏ ఎన్ బి) ఆధ్వర్యంలో మంగళవారం రామన్నపేటలో మాదకద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. "ఝఎ చీశ్ శీ ఱతీబస్త్రం -- ఝువ్‌వర్ శీ ాఱటవ" అనే నినాదాలతో బ్యానర్లు ప్రదర్శిస్తూ ప్రజలకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం కుటుంబాలను, సమాజాన్ని, యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, అలాంటి కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే 1908 టోల్‌ఫ్రీ నంబర్ లేదా 8712671111 వాట్సాప్ నంబర్‌కు తెలియజేయాలని సూచించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ చౌరస్తా వద్ద ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరిస్తూ, వాహనదారులకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. అదే సమయంలో వాహనాల పత్రాలను పరిశీలిస్తూ ప్రత్యేక వెహికల్ చెకింగ్ చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ స్పష్టం చేశారు. డ్రగ్స్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి సామాజిక రుగ్మతలను అరికట్టడంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ గోపాతి సతీష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సురేందర్, పిసి స్వామి నాయక్, రాఘవేంద్ర, ఎస్జి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**